


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

గురువారం 20-11-2025 పేజీలు : 21


# కోటి కాంతులతో అనంతుడి వైభవం

- ఘనంగా కోటి దీపోత్సవం..
- అనంత పద్మనాభ స్వామి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిటకిటలాడిన పుణ్యక్షేత్రం



2వ పేజీలో

# ఘోర ప్రమాదం తప్పింది..!



- టాటానగర్ ఎక్స్ప్రెస్ కు తప్పిన పెను ప్రమాదం
- పెందుర్తిలో రైల్వే పనులు జరుగుతుండగా ఘటన

3 లో

# మార్గశిర ఉత్సవ ఏర్పాట్లలో నిర్లక్ష్యం!

- హార్బర్ జోన్ అధికారుల తీరు పై సీపీ సీరియస్..!
- పోలీసు కమిషనర్ చెప్పిన ఆదేశాలు బేఖాతర్
- కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాల భద్రత పై పోలీసుల నిర్లక్ష్యం?
- స్వయంగా రంగంలోకి దిగిన సీపీ
- అడుగడుగునా ఆలయప్రాంతాల్లో పరిశీలించిన పోలీసు బాస్



2వ పేజీలో




- వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్తుల రాక
- తొలి దీపం వెలిగించిన ఎమ్మెల్యే గంటా
- స్వామివారిని దర్శించుకున్న సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు
- డీసీపీ మణికంఠ ఆధ్వర్యంలో సీఐ సిహెచ్ శ్రీధర్ నిర్వహణ



# కోటి కాంతులతో ఆనంతుడు కి వైభవం..

(పద్మనాభం : మేజర్ న్యూస్)

అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవానికి తరలివచ్చిన భక్తులతో విశాఖపట్నంలోని బీమిలి పద్మనాభం పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. ప్రతి ఏడాది కార్తీక బహుళ అమావాస్య రోజున ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ చలి తీవ్రంగా ఉన్నప్పటికీ మహిళలు లెక్కచేయకుండా అనంతపద్మనాభస్వామి మెట్లకు పసుపు బొట్లు పెట్టుకుంటూ గిరిని అధిరోహించి, తదేకంగా దర్శించుకున్నారు. ,కొండ దిగువన ఉన్న కుంతీ మాధవ స్వామి ఆలయం నుంచి అనంత పద్మనాభ స్వామి విగ్రహాన్ని మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో ఊరేగిస్తూ, స్వామి వారి తొలి పావంచా వద్దకు తీసుకొని వచ్చారు. స్వామి వారి విగ్రహానికి పూర్ణకలశాలతో స్వాగతం పలికి, గరుడవాహన పల్లకి పై నిలిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మెట్లపై ప్రమిదలలో తైలం పోసి, ఒత్తులతో సిద్ధంగా ఉన్న మహిళలు హరినామ స్మరణం చేస్తూదీపాలను వెలిగించారు. ఆ అనంత దీప వెలుగుల కాంతులతో అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం విరాజిల్లుతూ వెలుగొందింది. ఈ ఉత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.ఏటా కార్తీక బహుళ అమావాస్య సూర్యాస్తమయం తర్వాత... అనంతుని 1285 కొండ మెట్లకు దీపాలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతోపాటు రాయగడ, విజయవాడ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. కార్తీకమాసంలో దీపారాధన చేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.ఈ పండుగకు ముఖ్య అతిథిగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అతను కుమారుడు గంటా తేజతో హాజరై తొలి దీపం వెలిగించారు.ఈ పండుగ కార్యక్రమంలో సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత ప్రసాద పంపిణీ కార్యక్రమం, మంచినీటి సరఫరా, సరఫరా చేశారు. అలాగే అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిపి,డిసిపి ఆదేశాలతో పద్మనాభం సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.వైకాపా విజయనగరం జిల్లా పర్షిత్ చైర్మన్ చిన్న శ్రీను తన కుమార్తె సిరమ్మ కు ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు చేశారు.



**పద్మనాభ స్వామి ఆశీస్సులు అందరి మీద ఉండాలి**
**– ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులు అందరి మీద ఉండాలని భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి రావడం జరిగింది అన్నారు. ఒక నెల రోజులు ముందు నుంచి కూడా ఈ పండగ ఏర్పాట్లు గురించి కసరత్తు చేయడం జరిగింది అన్నారు.. ఒక రెండు మూడు ఆలయ అధికారులతో అటు ప్రభుత్వ అధికారులతో సార్లు రివ్యూ మీటింగ్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అయితే ఇటీవల పిడుగుపాటు వల్ల గుడి ధ్వంసం అయిందని దానిని సరి చేయడం జరిగిందన్నారు.అలాగే కొండ మీదకు ఘాట్ రోడ్డు కూడా నిర్మించడం జరిగిందని చెప్పారు. ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు అటు పోలీస్ యంత్రాంగం తో పాటు అధికార యంత్రాంగం కూడా సిద్ధంగా ఉందని తెలియజేశారు.

**తెలుగు వాళ్ళందరూ తప్పకుండా స్వామివారిని దర్శించుకోవాలి**
**– సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్**

తెలుగు వాళ్ళందరూ తప్పకుండా అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు తీసుకోవాలని సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ తెలిపారు.బుధవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.భీమిలి ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పారు.ప్రతి ఏడాది తన తప్పకుండా స్వామివారిని దర్శించుకుంటానని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావుకి అలాగే ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**పద్మనాభం ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం.. జిల్లా పరిషత్ చైర్మన్..చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ**

ఉత్తరాంధ్ర ప్రముఖ పుణ్యక్షేత్రం లో పద్మనాభం అనంత పద్మనాభ స్వామి ఆలయం ఒకటి అని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీను అలియాస్ చిన్న శ్రీను అన్నారు.నేడు దిపోత్సవం సందర్భంగా తన కుమార్తె సిరమ్మ తో కలిసి ప్రత్యేక పూజలకు హాజరైరు.అధికారులు ఆలయ అర్చకులు తొలి పావంచ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి దీపం అలంకరణ చేయించారు.

# మృగశిర ఉత్సవ ఏర్పాటులో నిర్లక్ష్యం..!

- ఇద్దరు అధికారులకు ఛార్జ్ మెమో లు !
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న స్టేషన్ సీఐ లు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబర్ 1, 2025న కార్తీక ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగింది.దీనిలో తొమ్మిది మంది మరణించారు. 25 మందికి పైగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి అధిక జనసందోహం, భద్రతా లోపాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఒకటే కావడమే కారణమని తేలింది.అలాంటి ఘటన ఈనెల 21 నుంచి విశాఖ లో జరగనున్న శ్రీ కనకమహాలక్ష్మి మాసోత్సవాలు సందర్భంగా జరగకుండా చూస్తే బాధ్యత పూర్తిగా పోలీసులపైనే ఉన్నదని విషయం పోలీస్ శాఖ మరిచిపోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఈనెల 21 నుండి వచ్చే నెల 19 తేదీ వరకు అమ్మవారి మార్గశిర ఉత్సవాలు జరగనున్నాయి.వారం నుండే ఈ ఉత్సవాలకు సంబంధించి భద్రతపై పోలీసు కమిషనర్ పదేపదే చెబుతున్న హార్బర్ ఏసిపి, వన్ టౌన్ సీఐ సీపీ ఆదేశాలను పక్కన పెట్టేశారనే విమర్శలు వచ్చి పడుతున్నాయి.భక్తుల భద్రత పై బాధ్యత లేకుండా పోలీసులు ప్రవర్తించకూడదంటూ సిపి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.అధికారుల తీరు పై సీపీ మండిపడినట్లు సమాచారం.క్యూ లైన్ కాంప్లెక్స్ లు .. బ్యారీకేడ్స్ సజావుగా భక్తుల కు దర్శనలు అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పిన అక్కడ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.దీనితో మంగళవారం సాయంత్రం సీపీ శంఖబ్రతబాగ్చి కనకమహాలక్ష్మి ఆలయం లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అక్కడ ఏర్పాట్లు చూసి అసహనం వ్యక్తం చేశారు.ఏసిపి.. సీఐ ల పనితీరు తీరు ఎలా ఉందొ అక్కడ ఏర్పాట్లు చూసి అవాక్కయ్యార అసంతృప్తి వ్యక్తం చేసిన సీపీ ఇద్దరు అధికారుల కు మెమో జారీ చేసినట్లు తెలుస్తోంది.దీనితో సీపీ స్వయంగా రంగంలోకి దిగి ఉత్సవ ఏర్పాట్లు దగ్గర



ఉండి మొదలుపెట్టారు.ఇది ఇలా ఉండగా మొదటి నుండి హార్బర్ సబ్ డివిజన్లో ఉన్న ఆ అధికారి పై అనేక ఆరోపణలు వచ్చిపడుతున్నాయి. ఇదే అలవాటుతో నేడు భక్తుల భద్రత పై నిర్లక్ష్యంగా ఉంటూ కాలక్షేపం చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అనుభవం లేని అధికారులు వలన వారి నిర్లక్ష్యం ప్రమాదాలకు నెలవుగా మారుతాయి అని పలువురు పేర్కొంటున్నారు.

**తీరు మారని అధికారులు..!!**

పోలీసులు ఆలయ అధికారులు కలిసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ కూడా దీనిపై స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల విమర్శలు వస్తున్నాయి.పది రోజులు ముందు నుంచి ఆలయ అధికారులతో కలిసి అమ్మవారి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షలు గానీ లేదా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై కానీ చర్చించకుండా రేపు అమ్మవారు ఉత్సవాలనగా ముందు రోజు ఆలయానికి వెళ్లి అక్కడ అధికారులు కలిసి హడావిడి చేస్తున్న పోలీసులు తీరుపై భక్తులు మండిపడుతున్నారు.ఈసారి అమ్మవారిని దర్శించుకునేందుకు గత ఏడాది కంటే భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా అటు ఆలయ అధికారులతో పాటు ఇటు పోలీసులు కూడా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు ఎటువంటి ఆశ ఒకరిని కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు.

**అనంతరం పద్మనాభం దిపోత్సవం బందోబస్తు విజయవంతం..**

నేడు అనంత పద్మనాభ స్వామి కోటి దీపోత్సవం పోలీసు బందోబస్తు ఏర్పాట్లు లో పోలీసులు విజయవంతం అయ్యారు.ముందస్తు గా సీపీ, డీసీపీ, పరివేక్షణ చేసి ఎటువంటి అవాంతరాలు జరగకుండా ప్రణాళికలు చేశారు.పద్మనాభం సీఐ సిహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో లో కోటి దీపోత్సవం బందోబస్తు.. ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ విషయంలో అద్భుతంగా పని చేశారు.భారీగా భక్తుల రావడంతో ఎటువంటి ట్రాఫిక్ సమస్యల లేకుండా చర్యలు చేపట్టారు.బందోబస్తు విజయవంతం కావడం తో సీపీ హర్షం వ్యక్తం చేశారు..

# ఘోర ప్రమాదం తప్పింది..!

- విద్యుత్ వైర్లపై పడిన పోల్
- అదే సమయంలో అటుగా వెలుతున్న 18910 టాటా నగర్ ఎక్స్ప్రెస్
- ఇద్దరు ఉద్యోగుల సహా ముగ్గురికి గాయాలు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



విశాఖ పెందుర్తి రైల్వే స్టేషన్ పరిధిలో బుధవారం ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం ముగ్గురు గాయపడ్డారు. వెంటనే వీరిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో అటువైపుగా టాటానగర్ ఎక్స్ప్రెస్ వస్తుంది. లోకో పైలట్ అప్రమత్తమై రైలు నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. లోకో పైలట్ స్పందించి రైలు వెంటనే ఆపకపోతే చాలా పెద్ద ప్రమాదం జరిగి ఉండేది. పెందుర్తి రైల్వే స్టేషన్ పరిధిలో ఓహెచ్ఈ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఒక విద్యుత్ స్తంభం , పక్కనే రైల్వే లైన్ ఓహెచ్ ఈ విద్యుత్ వైర్లపై అకస్మాత్తుగా పడింది. దీంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో దాదాపు గంట పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. రైల్వే సాంకేతిక నిపుణులు ఆ మార్గంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. అదే సమయంలో అటుగా వెలుతున్న 18910 టాటా నగర్ ఎక్స్ప్రెస్ లోకో పైలట్ అప్రమత్తమై రైలును నిలిపివేశారు. లోకో పైలట్ అప్రమత్తం కాకుంటే విద్యుత్ వైర్లు తగిలి పెను ప్రమాదమే జరిగి ఉండేదంటున్న స్థానికులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో టాటా నగర్ ఎక్స్ప్రెస్ కాసేపు నిలిచిపోయింది. యుద్ధ ప్రాతిపదికన రైల్వే అధికారుల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. అనంతరం ఘటనా స్థలం నుంచి టాటానగర్ ఎక్స్ప్రెస్ రైలు బయలుదేరింది. డ్రైవర్ అప్రమత్తం కాకుంటే పెను ప్రమాదం జరిగి.. రైలు ప్రయాణికులకు ప్రాణాలకు ముప్పు ఉండేదని స్థానికులు అంటున్నారు. రెండు మీటర్ల రైలు ఇంకా ముందుకు వచ్చుంటే ఊహించని ప్రమాదం జరిగేదని చెబుతున్నారు.

# రోడ్డు మధ్యలో అక్రమ పార్కింగ్ తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

సూర్య ఎఫెక్ట్

**గోపాలపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధి విజయ మెడికల్ ఆపోజిట్ రామకృష్ణ నగర్లో అక్రమంగా రోడ్డు మధ్యలో వాహనాలు పార్కింగ్ ద్వారా ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉన్న పార్కింగ్ వాహనాలను గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు ప్రజలు రాకపోకలకు అంతరాయం లేకుండా స్పందించి ప్రజలకు సౌకర్యవంతమైన మార్గాన్ని కల్పించినందుకు ట్రాఫిక్





ఏసిపికీ,ట్రాఫిక్ సిఐకి, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసువారికి ప్రజలు ధన్యవాదాలు తెలియపరిచారు ఎన్నో నెలలుగా ఇబ్బంది కరంగా ఉన్న వాహనాలు తొలగించడం ద్వారా ప్రయాణం సౌకర్యంగా ఉందని ట్రాఫిక్ సమస్య తొలగించినందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జీవీఎంసీ రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వసూలు పై ప్రత్యేక దృష్టి సారించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డి సి (ఆర్) ఎస్. శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మరో 4 నెలల్లో జీవీఎంసీ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి, ఖాళీ జాగా పన్నులతో పాటు పాత బకాయిలను , నీటి చార్జీలను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. కొన్ని జోనల్లో తక్కువగా పన్నుల వసూళ్లు చేస్తున్నారని వాటిపై దృష్టి సారించి పాత బకాయిలను కలిపి పనుల వసూళ్లను చేయాలన్నారు. నూతనంగా నియమితులైన రెవెన్యూ ఆఫీసర్లు వారి విధులు పట్ల అంకితభావంతో పనిచేయాలని ఎటువంటి అవినీతికి పాల్పడరాదని తెలిపారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షించి రోజుకో సచివాలయం పరిధిలోని ఇండ్లను సందర్శించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులను వసూలు చేయాలన్నారు. పనులు చెల్లింపుకు ప్రత్యేకంగా అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆస్తి పన్నుల విషయంలో కోర్టు కేసులు ఉన్నప్పటికీ పన్నుల వసూళ్లను చేయాలని తెలిపారు. 98 వార్డులలో సహాయక ఇంజనీర్లు (వాటర్ సప్లై ) ఎమినిటీ కార్యదర్శులను కలుపుకొని పనిచేయాలని రెవెన్యూ ఆఫీసర్లకు ఆదేశించారు. అంతేకాకుండా జీవీఎంసీ ఆస్తులైన షాపు రూములు ,కళ్యాణ మండపాలు మొదలైనవి మూడు నెలలు ముందే అడ్వాన్స్ గా అద్దెలు వసూలు చేయడంతో పాటు యూజీడి కనెక్షన్ పన్నులను కూడా వసూలు చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లు కు రెండు లక్షల వరకు డెలిగేట్ పవర్స్ ఇవ్వడం జరిగిందని వాటిని అత్యవసర పరిస్థితిలో వినియోగించుకోవాలని, అలాగే రెవెన్యూ వసూళ్ళు, పారిశుధ్య నిర్వహణపై ప్రతిరోజూ శ్రద్ధ వహించడంపై అధిక సమయం కేటాయించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. లైజనింగ్ ఆఫీసర్ మనిషా త్రిపాఠి తో ఎప్పటికప్పుడు సమీక్షించి రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. అనంతరం అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ మంచి అధికారులను ఎంపిక చేసి రెవిన్యూ అధికారులుగా నియమించారని, వారు జీవీఎంసీ రెవెన్యూ వసూళ్లను బలోపేతం చేయాలన్నారు. తర్వాత డిసి(ఆర్) మాట్లాడుతూ కొత్తగా నియమితులైన రెవిన్యూ ఆఫీసర్లు వారి కేటాయించిన విధులు పట్ల అంకితభావంతో పనిచేయాలని, కమిషనర్ రెవెన్యూ వసూళ్లకు సమర్థవంతమైన రెవెన్యూ అధికారులుగా మిమ్మల్ని నియమించారని తెలిపారు. అందరూ కలిసి జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి చురుకైన పాత్ర పోషించాలన్నారు. అనంతరం సిఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం అయినందుకు గాను జోనల్ కమిషనర్లు అందరూ కమిషనర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సమీక్షలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా వార్డు సచివాలయం ఎడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా పోటీలకు

## ఏయూ బ్యాడ్మింటెన్ పురుషుల జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్సిటి పురుషుల జట్టు ఖేలో ఇండియా బ్యాడ్మింటెన్ కు ఎంపికయ్యింది. ఈ పోటీలు ఈ నెల 24 నుంచి 28 వరకు రాజస్థాన్ జె.జె. టీ. యూనివర్శిటిలో జరుగుతాయని ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎస్ విజయమోహన్ తెలిపారు. జట్టు మేనేజర్ గా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి ఉంటారని, జట్టులో జి. నీరజ సాయి కుమార్, ఎస్ ఎ కె కోమల్ యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, కొత్తవలస వాగేవి డి గ్రీ కాలేజ్, బి. రాహూల్ ద్రావిడ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, యలమంచిలి, కె. కార్తీక్ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, పి. శరణ్ కుమార్ ఏయూ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి ఎంపికయ్యి బ్యాడ్మింటెన్ పోటీల్లో ఆడానున్నట్టు తెలిపారు. ఆచార్య బసవయ్య, డాక్టర్ రాంబాబు క్రీడాకారులను అభినందించారు.

# గోకాడ చెరువును ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

## - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** నగరంలో గల పార్కులు, చెరువులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 8వ జోన్ 96 వార్డు పరిధి సుందర నగర్ లో అభివృద్ధి చేస్తున్న గోకాడ చెరువు, సూర్య నగర్ లోని పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు సేద తీరేందుకు ఆహ్లాదకరమైన పార్కుల అభివృద్ధి అవసరమని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నగరంలోని పార్కులు, చెరువులు పై ప్రత్యేక దృష్టి చారించి అభివృద్ధి చేస్తుందన్నారు. 96వ వార్డులో సుందర నగర్ లో గోకాడ చెరువును అభివృద్ధి చేయడం జరుగుతుందని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, కూర్చునేందుకు బెంచీలు, ఆకర్షణమైన విద్యుత్తు వెలుగులు, పచ్చదనం మొదలైన పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే సూర్య నగర్ లోని పార్కును పరిశీలించి పెండింగ్లో ఉన్న ప్రతి పని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ సహాయక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు, జీవీఎంసీ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**మహా విశాఖ నగరపాలక సంస్థ**

**పత్రిక ప్రకటన**

G.V.M.C.-Layout / APDPMS No, 1086/0002/LP/Z1/2025 తేదీ :19-11-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయునదేమనగ M/s చిలుకూరి ఫార్మ్స్ మరియు డెవలపర్స్, దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీ చిలుకూరి శ్రీనివాస్, చిలుకూరి పార్మ్స్ అండ్ డెవలపర్స్, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, నిడిగట్టు పంచాయతి, నిడిగట్లు గ్రామ నందలి సర్వే సంఖ్య 17/1p, 2p, 4, 5p లో కవరు చేయబడ్డ విస్తీర్ణం 4.39 ఎకరాలు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం. 1086/0002/LP/Z1/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు జి.వి.ఎం.సి. కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు/సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

కమిషనర్
జి.వి.ఎం.సి




## ఎల్.కోట శాఖా గ్రంధాలయంలో విద్యార్థులకు పలు పోటీలు



**లక్కవరపుకోట నవంబర్ 19 మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రలో గల ప్రభుత్వ శాఖా గ్రంధాలయములో 58వ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా 19 తేదీ బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డిబేట్ మరియు డ్రాయింగ్ పోటీలు చైర్ గేమ్,పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంధాలయ అధికారిని మేరీ నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్ జె బి బి సి వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మరియు జెడ్ పి.హెచ్.స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారని, ఈ పరీక్షలను జామి నరేంద్ర, మురళి, ఎస్.అప్పారావు, జెఈ పర్యవేక్షణలో జరిగాయని, గెలుపొందిన వారికి ఉత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్ మాయాజాలం..!

- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న ప్రోగ్రామింగ్ అధికారి.! - పీడీ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న ఉపాధి అధికారులు.!

- సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలకు డిమాండ్



**మెరకముడిదాం నవంబర్ 19 మేజర్ న్యూస్ :** మండల ఉపాధి హామీ పనులు కూలీలకు అందని ద్రాక్ష గానే మిగిలుతున్నాయి. జిల్లా అధికారులు ఆదేశాలను ఇక్కడ ఉపాధి అధికారులు బేఖాతర్ చేస్తున్నారనడానికి ఈ కింద పేర్కొన్న ఆరోపణలు సాక్ష్యాలుగా ఉన్నాయి. టెక్నికల్ అసిస్టెంట్లు డైరెక్షన్లో వెళ్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలకు పనులు కల్పించుటలో తప్పు మీద తప్పు చేస్తూ, అడ్డంగా దొరికిపోయిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. పార దర్శకంగా జరగవలసిన ఉపాధి పనులు పక్కదారి పడుతున్నాయి. ఆధారాలతో కూడిన ఆరోపణలు ఎన్ని వచ్చినా ఉపాధి పనులు ను పర్యవేక్షించే ప్రోగ్రామింగ్ అధికారి ఇంత వరకూ కనీసం స్పందించలేదు. ఆ పనులతో తనకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతీ పనికీ ఫైనాన్సియల్ కు సంబంధించిన ఫైనల్ " కీ" పెట్టవలసిన అధికారికి క్షేత్ర, సాంకేతిక సహాయకులకు పై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయాల్సిన బాధ్యత ఉండదా! అంటూ పి ఓ ను ప్రశ్నించిన వారూ ఉన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మస్తర్లో ఎంత మాయాజాలం చేసినా మండల లేబర్ రిపోర్ట్ మాత్రం 400 లకు దరి చేరలేదంటే ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించే అధికార్లు ఉన్నారా! అనే సందేహము కలగక మానదు. ఉపాధి పనుల్లో లోపాలు కళ్లకు కట్టినట్లు పత్రికలు ఘోషిస్తున్నా, ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న ఈ మస్తరు మాయాజాలం, అధికారులకు తెలియకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. డి యస్ కె పెట్టిన ప్రోగ్రామింగ్ అధికారి ఆరోపణలపై పై దృష్టి పెట్టక పోవడం శోచనీయం. ఆధారాలున్నా చర్యలు తీసుకోకపోవడంతో జనాలు నవ్విపోతున్నారు. ఇదిలా ఉండగా"మేజర్ న్యూస్" పరిశీనలో ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న మస్తర్ మాయాజాలం పై అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తప్పు చేయలేదని దాంబికాలు పలుకుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సాఫ్ట్ వేర్, డీటెయిల్డ్ మస్తర్ యాప్ లో పనుల పారదర్శకతకు పాతర వేస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ తతంగము అంతా, పనుల ప్రోగ్రెస్ కొరకు టెక్నికల్ అసిస్టెంట్లే వెనుక ఉండి నడిపిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి." డీ "మస్తర్ లో చూపించిన ప్రాజెక్ట్ పేరొకటి, జరుగుతున్న పనిపేరు మరోకటి తో ఫోటోలు అప్లోడ్ చేస్తున్నట్లు తెలిసింది. అలాగే పని జరిగే ప్రదేశంలో అప్లోడ్ చేసిన ఫోటో ఒకటి ఉండగా, ఆనైన్ లో వేరొక ఫోటో కొట్టి ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులను బురిడీ కొట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కోసారి పని ప్రదేశం కు ఫీల్డ్ అసిస్టెంట్లు వెళ్ళకుండానే పాత ఫోటోకు,మరలా ఫోటో కొట్టి అప్ లోడు చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయి." డీ" మస్తర్ లో జెనరేట్ చేసిన దానికి, వారం చివరలో పేమెంట్ చేసిన దానికి వ్యత్యాసం ఉన్నట్లు ఆన్లైన్ రిపోర్టల పరిశీలలో తేటతెల్లమైంది. ఇదంతా తప్పని తెలిసినా పనులు పర్యవేక్షించే అధికారులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న తప్పులను వెనకేసుకు రావడం హాస్యాస్పదం గా ఉందని విమర్శలు వస్తున్నాయి. పనుల విర్వహణ పై నిర్లక్ష్యం వహిస్తున్న మండల ఉపాధి హామీ ఉపాధి హామీ పథకం డివిజనల్, జిల్లా అధికారులు, విచారణ జరిపించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఉపాధి వేతన దారులు నుండి డిమాండ్ వినిపిస్తుంది. లేనిచో పాత పనుల అన్నిటి పై రాబోయే సోషల్ ఆడిట్ లో పెద్ద ఎత్తున పిర్యాదుల ఇచ్చేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలి



**నెల్లిమర్ల, నవంబరు 19, మేజర్ న్యూస్ :** విద్యార్థులు శ్రద్ధగా చదువు కుని మంచి ఫలితాలు సాధించి పాఠ శాలకు తల్లి దండ్రులకు పేరు ప్రఖ్యా తులు తేవాలని ఆర్ఐఓ తవిటినాయుడు అన్నారు. నెల్లిమర్ల జ్యోతిబా పూలె బిసి బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ప్రిన్సిపాల్ బిబి రావు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పది, ఇంటర్ ఫలితాల్లో ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థులు హవా చాటుతున్నారని చెప్పారు. విద్యార్థులు కష్టించి చదివి ఎంట్రాన్స్ ద్వారా ఇక్కడ సీట్లు సాధిస్తారని చెప్పారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఐఐటీ, నీట్ శిక్షణను ఇంటర్ విద్యార్థునులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెల్లిమర్ల ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు



**తెర్లాం, నవంబరు 19 (మేజర్ న్యూస్) :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా స్థానిక గ్రంధాలయం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బుధవారం జరిగిన వేడుకలో తొలుత స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి సి.హెచ్.కృష్ణమూర్తి ఇందిరా గాంధీ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అలాగే నెమడం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన సేవలు దేశానికి గర్వకారణంగా నిలిచాయని మహిళ లోకానికి ఆమె మార్గదర్శకురాలిగా మారిందని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు ఆమె జీవిత చరిత్ర పైన క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్య క్రమంలో వారితో పాటు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌పై విస్తృత ప్రచారం చేయాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 19, మేజర్ న్యూస్ :** నగరంలో అనధికార, అనుమతులు లేని లేఅవుట్లు, భవన నిర్మాణాలను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పై విస్తృత ప్రచారం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధ వారం వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. నగర క్రమబద్ధీకరణలో భాగంగా ఫ్లెక్సీలు లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి సచివాలయాల పరిధిలో ఉన్న ఇబ్బందులను గమనించి పరిష్కరించాలన్నారు. అక్రమ నిర్మాణాలను అనుమతి లేని కట్టడాలను ఎట్టి పరిస్థితులోను అనుమతించ వద్దని చెప్పారు. నిర్మాణ పనులను ప్రారంభ దశలోని అడ్డుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, టిపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక శారీరక దృఢత్వం సాధ్యం

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం నవంబర్ 19, మేజర్ న్యూస్ :** క్రీడల్లో భాగస్వాములు అవ్వడం ద్వారానే మానసిక శారీరక దృఢత్వం పొందటం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం లోని విజ్జి స్టేడియంలో డిఎస్ రాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాభై ఏళ్ల క్రితమే క్రికెట్ కోసం విజయనగరంలో స్టేడియం ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. స్టేడియం నిర్వహణ కోసం డొనేషన్స్ స్వీకరించి వాటి ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తూ, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయటం, శిక్షణ తీసుకొనే వారికి ఇక్కడే మంచి హాస్టల్ ఏర్పాటు చేయటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. డిఎస్ రాజు పేరుమీద ఆయన మనవడు శిరీష్ గ్రామీణ స్థాయిలో క్రికెట్ ని అభివృద్ధి చేసేందుకు 14 టీమ్ లతో టోర్నమెంట్ నిర్వహిస్తూ, రూ. 3 లక్షలు నగదు బహుమతిగా ఇవ్వటం పట్ల ఆయనకు మన స్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొని ప్రసంగించారు. స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రతపై దృష్టి సారించాలి



**చీపురుపల్లి, నవంబర్ 19 మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీలో పచ్చదనం పరిశుభ్రతపై గ్రామ సర్పంచులు దృష్టి సారించాలని ఎంపీడీవో ఇప్పలవలస సురేష్ కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్ ఎస్ డి జిలు థీమ్ 5 కింద పరిశుభ్రత మరియు పచ్చదనం పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ శిక్షణ కు మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు అందరు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి వై.సింహాచలం శిక్షకులుగా వ్యవహరించారు.

# అక్రమ కేసులు బనాయించడం రాజ్యాంగ ధర్మమా....

**- ఏ అర్హతతో విమర్శలు చేస్తున్నారో చెప్పాలి - ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు - వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి**




**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో బగ్గు అర్చన రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ, అధికారిక కార్యక్రమాల్లో హడావుడి చేస్తున్నారని వైకాపా నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో యువజనవిభాగం బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలాకి జడ్పీటీసీగా భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యను విమర్శించే అర్హత బగ్గు అర్చనకు లేదన్నారు. ప్రజల సమస్యల మీద స్పందించే నాయకుడు కృష్ణ చైతన్య అని పేర్కొన్నారు. దమ్ముంటే ప్రజా క్షేత్రంలో గెలిచి విమర్శలు చేయాలనీ సూచించారు. ఆకాశం మీద ఉమ్ము వేస్తె మన మీదే పడుతుందని, ఈ విషయం విదేశాల్లో ఉండి ఇప్పుడు నియోజకవర్గంలో పార్ట్ టైం రాజకీయాలు చేస్తున్న బగ్గు అర్చనకు తెలియదన్నారు. దమ్ముంటే నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అవినీతి మీద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇసుక, మద్యం మాఫియాలకు అడ్డాగా నరసన్నపేటను మార్చింది మీరు కాదా. గాలివాటం రాజకీయం దాసన్న కుటుంబానిది కాదు. ఓడితే విదేశాల్లో, గెలిస్తే నియోజకవర్గంలో ఉండే నాయకుడు కాదు కృష్ణచైతన్య ప్రజల నుంచి వచ్చిన నాయకుడు ఆయన పోలాకి జడ్పీటీసీగా భారీ మెజారిటీతో గెలుపొందారు. ప్రజల సమస్యల మీద స్పందించే నైజం ఆయనది. దమ్ముంటే ప్రజా క్షేత్రంలో గెలిచి విమర్శలు చేయండి. ఆకాశం మీద ఉమ్ము వేస్తె మన మీదే పడుతుంది. ఈ విషయం విదేశాల్లో ఉండి ఇప్పుడు నియోజకవర్గంలో పార్ట్ టైం రాజకీయాలు చేస్తున్న బగ్గు అర్చనకు తెలియదన్నారు. వైకాపా హయాంలో నియోజకవర్గం లో ఎంత మంది టీడీపీ నేతల మీద కేసులు నమోదు అయ్యాయో చెప్పాలన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు అరెస్ట్ జరిగిందని, ఆ సమయంలో నియోజకవర్గంలో నిరసన తెలిపిన మీ తండ్రి మీద కేసు పెట్టడానికి పోలీసులు ప్రయత్నం చేస్తే వద్దు అని వారించిన మనసున్న నాయకుడు కృష్ణ దాస్ అని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి అని సూచించారు. ఈ సమావేశం లో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్ మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, రెంటికోట త్రినాధరావు , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు కుప్పిలి రాంకుమార్ , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, బమ్మిడి రాజు, పాసిన రమణ, చల్ల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు చిన్న చూపా...!

**- మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రీరాములు ధ్వజం**
**- సాదాసీదాగా సమావేశం..పలువురు అధికారులు గైర్హాజరు**
**- అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రత్యేక ఆహ్వానితులు ఉంగ సాయికృష్ణ**




**పలాస, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు చిన్న చూపు తగదని మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు ధ్వజమెత్తారు.పలాస మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండల వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు మాట్లాడుతూ మండల ఇంజనీరింగ్ అధికారులతో పలు అంశాలపై చర్చించేందుకు కార్యాలయానికి వస్తే సరైన సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తించడం తనకు మనస్థాపం కలిగించిందని శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. చినంచల ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధనరావు వ్యవసాయ శాఖ అంశంపై ఏవో పోలారావు ను ఈ కేవైసీ అంశంపై ప్రశ్నించగా,ఈ ఏడాది మండలంలో 12 వేల 613 ఎకరాలకు చెందిన వివిధ భూములకు రైతుల పేర్లు ఈ క్రాఫ్ లో నమోదు చేశామని డేటా ప్రకారం వారి పేర్లను నమోదు చేయడం జరిగిందని బదులిచ్చారు. మండలంలో 13 సచివాలయ కేంద్రాలను పాడి ప్రొక్యూర్మెంట్ కు ఎంపిక చేసామని అక్కడి రైతు సేవా కేంద్రాల ద్వారా ఆయా పంచాయతీల్లో వివరాలను రైతులు నమోదు చేసుకుంటే ధాన్యం బస్తాలను వివిధ మిల్లులకు తరలించవచ్చునన్నారు. ఇరిగేషన్ శాఖ అంశంపై జేఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ లొత్తూరు వరహాల గడ్డను ఆధునీకరించేందుకు కోటి యాభై లక్షల రూపాయలతో ప్రతిపాదనలు చేపట్టేందుకు ప్రభుత్వానికి తెలియజేశామని అన్నారు.గడ్డను లోతు చేసి రైతులకు ఒక ఉపయోగపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.అనంతరం హౌసింగ్,వెలుగు,ఐసిడిఎస్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,విద్య, విద్యుత్ అంశాలపై సమావేశంలో అధికారులు చర్చించారు.సమావేశానికి సంబంధించి పలువురు అధికారులు గైర్హాజరు కావడంతో వారికి మెమో జారీ చేస్తామని ఎంపీడీవో వసంత కుమార్ సభా ముఖంగా తెలిపారు.కాగా ప్రత్యేక ఆహ్వానితులు ఉంగ సాయి కృష్ణ సమావేశం సాదాసీదాగా జరగడం, పలువురు అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో కాస్త అసంతృప్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పలాస పిఏసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు,ఉప మండలాభివృద్ధి అధికారి మెట్ట వైకుంఠ రావు, తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**● "పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ" రెండో విడత చెక్కులు పంపిణీ ● జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ● ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. నరసన్నపేట మార్కెట్ యార్డులో రైతు సంబరం సభ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని అధిక శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధార పడుతున్నారని, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది, కేవలం రూ. 7000 మాత్రమే ఇచ్చిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ – సూపర్ సక్సెస్ అని పేర్కొన్నారు. ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్ర వాటా రూ.5 వేలు చొప్పున మొత్తం 7 వేలు జమ చేశామని అన్నారు. తొలి విడత 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర రైతులకు లబ్ది చేకూరిందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు సొమ్మును రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో 37,741 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది అన్నారు. ఈ సందర్భంగా రైతులకు



రూ.24.71 కోట్లు రూపాయలు చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వ్యవసాయ అధికారులు, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ అనుబంధ కమిటీల సభ్యులు, సర్పంచ్లు,ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# చారిత్రక వైభవం దిశగా కాస్మోపాలిటన్ క్లబ్

**- ఆర్థిక స్వయం సమృద్ధికి కలెక్టర్, ఎమ్మెల్యే కీలక ప్రణాళిక**



**శ్రీకాకుళం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** సుదీర్ఘ చరిత్ర కలిగిన నగరంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, దానికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని జిల్లా కలెక్టర్, క్లబ్ చైర్మన్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి బుధవారం ఉదయం మారుతి థియేటర్ ఎదురుగా ఉన్న క్లబ్‌ను సందర్శించిన కలెక్టర్‌కు, క్లబ్ నిర్వహణ సరిగా లేక శిథిలావస్థకు చేరుకుందని కార్యదర్శి సురంగి మోహన్ రావు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పుండ్కర్, క్లబ్‌కు ఆర్థిక స్వయం సమృద్ధిని కల్పించే దిశగా కీలక ప్రణాళికను సూచించారు. ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న క్లబ్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించడం ద్వారా నెలవారీ అద్దె ఆదాయంతో క్లబ్‌ను సర్వాంగ సుందరంగా, ఆధునికంగా తీర్చిదిద్దవచ్చు అని ఆయన ప్రతిపాదించారు. గతంలో ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి క్రీడల కోసం ఈ క్లబ్‌కే వచ్చేవారని ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని గెజిటెడ్ ఉద్యోగులు, అలాగే రిటైర్ అయిన ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు క్లబ్‌ను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం తరపున తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్లబ్ అభివృద్ధికి సంబంధించిన తగిన ప్రతిపాదనలతో క్లబ్ సభ్యులంతా మరోసారి తనను కలిసి చర్చించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు.

# శిక్షణలతో బోధనా నైపుణ్యాలు పెరుగుదల

**: ఎంఈఓ**



**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చెందిన 33 మంది ఉపాధ్యాయులకు టీచ్ టూల్స్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని 18, 19 తేదీలలో నరసన్నపేట బోర్డు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి 2 పేడాడ దాలినాయుడు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్స్ ఉర్లాం తెలుగు ఉపాధ్యాయులు భూపతిరావు, సిఆర్ఎంటిలో జి. శ్రీనివాసరావు, ఎం. చిన్నారావు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ఎంఈఓ 2 పేడాడ దాలినాయుడు ఉపాధ్యాయులకు వివరించారు. శిక్షణలో నేర్చుకున్న మేలుకువలను బోధనలో జోడించి విద్యార్థుల విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు కారకులు కావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పి వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపరచుకొని విద్యార్థులకు మెరుగైన బోధన అందించి బోధన ఫలవంతం అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, బోర్డు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జెన్ జీ హ్యాంగ్ఔట్ పై అవగాహన సదస్సు



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగంలోని పీటర్ డ్రక్కర్ స్మార్ట్ సెమినార్ హాల్‌లో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ మరియు ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా బుధవారం నాడు "ఇన్నోవేషన్ జెన్ జీ " పై అవేర్నెస్ ప్రోగ్రామ్" ను ఘనంగా నిర్వహించారు. డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ జాలాది రవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఇండియా పోస్ట్‌కు చెందిన పలువురు అధికారులు పాల్గొని, జనరేషన్ జడ్ కోసం రూపొందిస్తున్న ఆధునిక సేవలు, డిజిటల్ అవకాశాలు మరియు ఇన్నోవేటివ్ పరిష్కారాలపై విశదీకరించారు. పీ. కోమల్ కుమార్, డిప్యూటీ సుపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్, "ఇండియన్ పోస్ట జి జడ్ హ్యాంగ్ అవుట్" కార్యక్రమం ద్వారా ప్రస్తుతం యువతకు అందుబాటులో ఉన్న డిజిటల్ పోస్టల్ సేవలు, ఫైనాన్షియల్ టెక్నాలజీలు మరియు ఆన్‌లైన్ అవకాశాలపై అవగాహన పెంచుతాయని, క్వి ఆర్ ఆధారిత సేవలు, డిజిటల్ పేమెంట్స్, డోర్‌స్టెప్ బ్యాంకింగ్ వంటి కొత్త సేవలను జ జడ్ తరానికి చేరువ చేస్తుందనీ యువతలో ఆవిష్కరణలు ప్రోత్సహించడం. పోస్టల్ సేవలలో జరుగుతున్న ఇన్నోవేషన్లను పరిచయం చేయడం ద్వారా జీ జడ్ తరాన్ని సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సహిస్తుంది వివరించారు. జి. జగదీష్, ఇండియా పోస్ట విశాఖపట్నం నార్త్ సబ్ డివిజన్, ఇండియా పోస్ట అందిస్తున్న ప్రొడక్ట్స్ మరియు సర్వీసెస్ గురించి వివరణ ఇచ్చారు. ఎన్. రాజా పోతన్, డెవలప్మెంట్ ఆఫీసర్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ బ్యాంక్ సేవల ప్రయోజనాలను వివరించారు. శ్రీ శివ, మేనేజర్, ఇండియా పోస్ట పేమెంట్స్ బ్యాంక్, ఐ పి పి బి డిజిటల్ సర్వీసులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ ఇన్క్లుజన్, డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ పెంపు పోస్టల్ సేవల ద్వారా డిజిటల్ లావాదేవీలు, భద్రత, సేవింగ్స్ సంస్కృతి వంటి అంశాలను యువతకు వివరించడం ద్వారా వారి ఆర్థిక చైతన్యాన్ని పెంచుతుందనీ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య సమన్వయం చేశారు మరియు విద్యార్థులకు పోస్టల్ సేవల్లో జరుగుతున్న ఆధునీకరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆర్ హెప్సీబా, డాక్టర్ డి స్వరూప విద్యార్థిని విద్యార్థులు, పరిశోధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన

– ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు




**ఆరిలోవ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డులో పరిధిలోగల వివేకానంద నగర్ లో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, పదో వార్డు కార్పొరేటర్ , మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని సుమారు 30 లక్షల జీవీఎంసీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి వేమల వెంకట్రావు, బిజెపి అధ్యక్షులు దొంతల రమణ , జనసేన అధ్యక్షులు బండి రాజా రమేష్, ఉపాధ్యక్షులు చోదుగంజి అప్పలనాయుడు క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జి లు,చనుమోలు శ్రీనివాసరావు,బుగత తాతారావు, అధికార ప్రతినిధి కర్రీ వెంకట రామారావు, మొకర గురునాథ్, కాళ్ల అప్పారావు, కొబ్బరి సత్తిబాబు సంతోష్ కుమార్, కుందూరు కొండమ్మ, కిల్లం పల్లి రమణి, ధనలక్ష్మి, గ్రామ సంఘం సభ్యులు అప్పారావు తదితరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు

# వస్త్రాలు అందచేసిన కూటమి నేతలు



**మధురవాడ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** కాపులుప్పాడ 4వవార్డ్ సచివాలయం పరిధిలో పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 4వవార్డ్ కాపులుప్పాడ సచివాలయం పరిధిలో కూటమి నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలుప్పాడ సచివాలయం పరిధిలో ఉన్న కూటమి నాయకులు పాల్గొని పారిశుధ్య కార్మికులకు వస్త్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అంటే ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని వాటిని నిత్యం సూర్యోదయంకు ముందే మేల్కొని పారిశుధ్య కార్మికులు పరిసరాలను శుభ్రం చేస్తుంటారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి వస్త్రాలను అందచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బి బంగారు రెడ్డి, డి నర్సింహామూర్తి, జి శ్రీరామ్, ఎస్ రమణ, ఎమ్ రాజేంద్రప్రసాద్, డి అప్పలకొండ, వి రమణ, డి గోవింద, ఎన్ ఎల్లాజీ, జనసేన నాయకులు వై ఎల్లయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**అనందపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన షిణగం. లక్ష్మి రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందినది ఆనందపురం పువ్వులు మార్కెట్ కొచ్చి పువ్వులు కొనుగోలు చేసుకుని గోపాలపట్నం వెళుతున్న సమయంలో మార్గమధ్యంలో జాతీయ రహదారి శొంఠ్యాం రవి రేస్ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డుపైన నిలిపియున్న లారీని ఆటో బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో డ్రైవర్ అప్పలరాజుకు గాయాలు కావడంతో విశాఖ మెడికవర్ హాస్పిటల్కు వైద్యం నిమిత్తం పంపించారు. ఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు లక్ష్మి భర్త సన్యాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి డెడ్ బాడీని భీమిలి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు ఈ కేసును ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసునాయుడు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కమిషనర్ స్పందించాలి అధికారులకు నోటీసులు ఇవ్వాలి

**– జోన్8 అనధికారిక నిర్మాణాలపై కమిషనర్ స్పందించాలి**

**– అక్రమానికో రేటు**

**– ఎమ్మెల్యే కార్యాలయానికి ప్యాకేజీలు**

**– రాజకీయ నాయకుల సిఫార్సులు అధికారులు అత్యుత్సాహం**

**గోపాలపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జోనల్ కార్యాలయం ఎనిమిదిలో అనధికారిక నిర్మాణ సంఖ్య రోజుకి పెరిగిపోవడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు మౌలిక వసతులను కోల్పోతున్న ప్రజలను పట్టించుకునే నాధుడే లేడంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు రాజకీయ నాయకుల వత్తాసుతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులు చెప్తూనే నిర్మాణాలకు అధికారుల సహకారం పూర్తిస్థాయిలో అందిస్తున్నారు ఎమ్మెల్యే కార్యాలయానికి ప్యాకేజీలు ఇస్తున్నామంటూ చెబుతూ అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు ఇందులో వాస్తవాలు పై స్థానిక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నోరు మెదపకపోవడం గమనార్హం జీవీఎంసీ,జోన్8,90వవార్డు, కాకానినగర్,సచివాలయం సంఖ్య:475,పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అనాధికారిక నిర్మాణాలు రెండు జరిగాయి సాయి కుమార్ అనే బిల్డర్ అక్రమ నిర్మాణాలు నిర్మించినట్లుగా స్థానికులు తెలియపరుస్తున్నారు ఈ నిర్మాణాలపై ఇంతవరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు తూతూ మంత్రపు నోటీసులు జారీ చేస్తూ అక్రమ నిర్మాణాల ఆపేందుకు కాదు గాని నిర్మాణాలను కొనసాగించుకోవడానికి జారీ చేస్తున్నట్లు ఉంది ఇంతవరకు ఏసీపి రామలింగేశ్వర రావు ఈ అక్రమ నిర్మాణాలను తొలగించే దిశగా చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలియపరుస్తున్నారు రాజకీయ నాయకుల సిఫార్సులతోనే అక్రమ నిర్మాణం జరిగిందని ఇందులో వాస్తవాలు ఎమ్మెల్యే తెలియపరచాలని స్థానికులు కోరుతు న్నారు ఏమైనాప్పటికీ అక్రమ నిర్మాణాలు వెనక ఉన్న రాజకీయ కోణం ప్లానింగ్ అధికారులు



ఉత్సాహంతో అక్రమ నిర్మాణాల సంఖ్య రోజుకి అధికమవుతుంది ఈ నిర్మాణాలపై జీవీఎంసీ కమిషనర్ తక్షణమే స్పందించి సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగిం చాలని స్థానికులు కమిషనర్ని డిమాండ్ చేస్తున్నారు.

# కేర్ హాస్పటల్ లో ' గుండె మార్పిడి' విజయవంతం

**ఆరిలోవ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆరిలోవ హెల్త్ సిటీ లో గల కేర్ ఆస్పత్రిలో అతి ప్రమాదకరమైన హృదరోగం తో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి విజయవంతంగా గుండి మార్పిడి చేసి రికార్డు నెలకొల్పారు. హెల్త్ సిటీ లో కేర్ ఆస్పత్రిలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేర్ వైద్యులు వివరాలు వెల్లడించారు. 54 ఏళ్ళు వయస్సున్న వ్యాపారవేత్త హృదరోగం సమస్యతో మూడు నెలల క్రితం కేర్ ఆస్పత్రి వైద్యులను సంప్రదించారు. కేర్ కార్డియాలజీ విభాగం వైద్యులు వైద్యం అందించినా, రోగ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఫలితం లేకపోయింది. రోగి ఆహారం తీసుకోవాలన్న, నడవాలన్నా మాట్లాడాలన్నా తీవ్రమైన ఆయాసంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. గుండి మార్పిడి ఒక్కటే రోగి కోలుకోడానికి ప్రత్యనమయం కావడంతో దాతల కోసం కేర్ వైద్యులు జీవనధాన్ ను సంప్రదించారు. శ్రీకాకుళం ఆసుపత్రిలో దాత ఉండటంతో గత నెల 26 తేదీన విశాఖ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో నిర్దేశించిన స్వల్ప సమయంలో శ్రీకాకుళం నుండి విశాఖపట్నం కి దాత గుండెను చేర్చారు. అనంతరం సంక్లిష్టమైన ఈ గుండు మార్పిడి ప్రక్రియ డాక్టర్ ఎల్ విజయ్ మార్గదర్శకత్వం వహించగా, సీనియర్



కార్డియాలజిస్ట్ డాక్టర్ సి వి రావు నేతృత్వంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్, అనాస్థిషియ విభాగాల నిపుణుల సహకారంతో విజయవంతంగా జరిపినట్టు వైద్య బృందం తెలిపారు. వనధాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రాణ రక్షణ కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి, పోలీస్ శాఖ చూపిన సేవాభావం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ కే ప్రవీణ్ కుమార్. కేర్ సి ఓ ఓ సుఖేష్ రెడ్డి సమావేశంలో డాక్టర్ ఎల్ విజయ్, డాక్టర్ సి వి రావు, డాక్టర్ కిరణ్ బాబు, వేణుగోపాల్ పాల్గొని వివరాలు వెల్లడించారు.

# మైనర్ విద్యార్ధి మిస్సింగ్ కేసు నమోదు



**మధురవాడ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** రేవల్లపాలెంలో మైనర్ విద్యార్థి అదృశ్యమైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వై.మౌలిక్, (16) మధురువాడ రేవల్లపాలెం ప్రశాంత రెసిడెన్సీలో నివాసం ఉంటున్నాడు. విద్యార్థి శ్రీ విశ్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో తన నివాసం నుండి ఎవరికి చెప్పకుండా బట్టలు సర్దుకొని ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు మౌలిక్ తల్లి శిరీష రాణి పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు పిర్యాదు చేసారు. ఆమె పిర్యాదు పైపీఎంపాలెం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసారు. కేసు నమోదు చేసిన పీఎంపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థి సమాచారం తెలిసిన వారు పీఎంపాలెం పోలీసులకు సమాచారం అందచేయాలని కోరారు.




## పూడిమడకలో మరమ్మతులకు గురైన వాటర్ ట్యాంకు

**- భయాందోళన గ్రామ ప్రజలు - ఎంతలా పాడైన పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు - ఇప్పటికైనా ప్రజల సమస్యలు - తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**



**అచ్చుతాపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో పూడిమడక గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకు మరమత్తులకు నోచుకొని పూర్తిగా పాడయింది ఎవరిమీద ఎప్పుడు పడుతుందో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారు పూడిమడక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం సంబంధించిన అధికారులు మాత్రం నమ్మకం నీరెత్తినట్టు ఎన్ని సార్లు తెలియచేసిన సరే పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఈ సమస్యపై ఆలోచించి సమస్య పూర్తి పరిష్కారం చేస్తారని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## రాజయ్యపేట బల్క్ డ్రగ్స్ రద్దు చేయాలని మద్దతు పలికిన ఐద్వా సంఘం అధ్యక్షురాలు పి మాణిక్యం



**అచ్చుతాపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం. ఐద్వా ఆధ్వర్యంలో ఈరోజు నక్కపల్లి మండలం రాజీపేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు శ్రీదేవి జాయింట్ సెక్రెటరీ రమణి సత్యవతి .రమణి ఈరోజు రాజీపేట ధర్నాకి వచ్చి బల్క్ డ్రగ్స్ పార్క్ ని రద్దు చేయాలని మద్దతు తెలియజేశారు. అన్ని ప్రజా సంఘాలు సంఘీభావం తెలియచేశారు. బల్క్ డ్రగ్స్ పార్కు వలన మత్స్యకారుల సంపద నాశనం అవుతూ ఉంది ఈరోజు ఉపాధి కోల్పోయారు 67 రోజుల నుంచి ధర్నా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు దౌబాగ్య స్థితిలో ఉన్నాది ఈరోజు అదే కంపెనీ వస్తే క్యాన్సర్ .మలేరియా. డెంగ్యూ. గర్భాసయ్య సంబంధించిన సమస్యలతో చాలా బాధపడుతున్నారు. ఒక ప్రక్క హిట్రో వచ్చి అనేకరకాల జబ్బులు బారిన పడుతున్నారు. ఉపాధి కోల్పోయారు కావున తక్షణమే బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేయాలని ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం. సెక్రటరీ డిడి వరలక్ష్మి. ట్రెజరీ కెవిఎస్ సూర్యప్రభ .జిల్లా నాయకులు ఎల్ గౌరీ జాయింట్ సెక్రెటరీ మంగతాయారు .అన్నపూర్ణ. సత్య. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం

**- మాట తప్పని ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు రైతుల ఖాతాల్లోకి రూ. 7,000 జమాలి**
**- నర్సీపట్నం నియోజకవర్గానికి రూ. 23.10 కోట్లు విడుదల**
**- వివరాలను వెల్లడించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ : చింతకాయల అయ్యన్నపాత్రుడు**





**నర్సీపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆంధ్రప్రదేశ్‌ల శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం అనకాపల్లి జిల్లా, నాతవరం లో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా నేడు కేంద్ర ప్రభుత్వం వాటా రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 5,000 కలిపి మొత్తం రూ. 7,000 లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత ఆగస్టులో మొదటి విడతగా రూ. 7,000 ఇచ్చామని, మిగిలిన రూ. 6,000 త్వరలో మరో విడతలో అందజేస్తామని స్పష్టం చేశారు.

**- జిల్లాల వారీగా నిధుల వివరాలు:**

రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు గాను ఈ ఒక్కరోజే రూ. 3,135 కోట్లు విడుదల చేసినట్లు స్పీకర్ తెలిపారు. అనకాపల్లి జిల్లా: జిల్లా వ్యాప్తంగా 2,42,480 మంది రైతులకు సుమారు రూ. 158.40 కోట్లు జమ అయ్యాయి. నర్సీపట్నం నియోజకవర్గం: నియోజకవర్గంలోని 35,040 మంది రైతులకు గాను రూ. 23.10 కోట్లు విడుదలయ్యాయి. నాతవరం మండలంలోని 10,780 మంది రైతులకు నేడు రూ. 7.12 కోట్లు వారి ఖాతాల్లో పడ్డాయి. రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా ఆరోగ్యాన్ని మరియు నేల సారాన్ని కాపాడుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జడ్పిటిసి సుకల రమణమ్మ, ఆర్డీవో వివి రమణ, ఏ డి ఏ శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర , పిఎసిఎస్ చైర్మన్ బోలెం రాంప్రసాద్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డబ్బులే ముద్దు భద్రత వద్దు!

**- ఇదీ రైల్వే పార్కింగ్ కాంట్రాక్టర్ తీరు**
**- రైల్వే స్టేషన్ లో వాహనాలకు భద్రత ఏది?**
**- ఫీజు స్థలానికే గాని వాహనాలకు కాదట..!**
**- ఇరుకు స్థలంలో పార్కింగ్ ఆపై వాహనాలు డామేజ్**
**- మాకు సంబంధం లేదంటున్న కాంట్రాక్టర్**



**అనకాపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో బెల్లంపల్లిగా ప్రసిద్ధి చెందిన అనకాపల్లి పట్టణంలో రైల్వే స్టేషన్ ప్రయాణికులు అష్టకష్టాలు పాలవుతున్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధిపై దృష్టి సారిస్తున్న అధికారులకు ప్రయాణికుల అగచాట్లు పట్టడంలేదు. ప్రతిరోజూ వందలకొద్ది ప్రయాణికులు అనకాపల్లి పరిసర ప్రాంతాల నుంచి సుదూర ప్రాంతాలకు, తీర్థయాత్రలకు వెళ్లేందుకు ప్రజలకు ఉన్న ఏకైకమార్గం అనకాపల్లి రైల్వేస్టేషన్ ఒక్కటే. నిత్యం వివిధ పనుల మీద అనకాపల్లి నుంచి విశాఖపట్టణం వరకు వందలాది మంది ప్రయాణికులు ట్రైన్ గుండా ప్రయాణిస్తారు. ఆధునీకరణ పేరుతో రెండేళ్లు కాలముగా రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. స్టేషన్లో పార్కింగ్ అస్తవ్యస్తంగా ఉందని, టికెట్ బుకింగ్ ఒకచోట ఉంటే పార్కింగ్ మరోచోట పెట్టారని, పార్కింగ్ ఫీజు చెల్లించినా వాహనాలకు భద్రత లేకుండా పోతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రతీరోజు 800 నుంచి 1000 వాహనాలు పార్కింగ్ చేస్తుంటారని, కనీస భద్రత పలుమార్లు వాహనాలు కూడా దొగిలించబడ్డాయని, వాహనాలకు డామేజ్ అయ్యినప్పుడు నిర్వాహకులను ప్రశ్నిస్తే కేవలం స్టేషన్ లో స్థలం ఇచ్చినందుకే పార్కింగ్ ఫీజు అంటూ తేలికగా మాట్లాడుతున్నారని, దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఇటీవల ఒక ప్రయాణీకుడు రైల్వే స్టేషన్ స్టాండ్ లో ఉదయం స్కూటీ పెట్టి ఉదయ్ ఎక్స్‌ప్రెస్ లో రాజమండ్రి వెళ్లారు. సాయంత్రం వచ్చేసరికి బైకు టైరులు కత్తితో కోయబడి ఉన్నాయి. ఇదేంటని ప్రశ్నించగా మరుసటిరోజు రండి, ఈలోగా విచారణ చేస్తామని స్టాండ్ లో ఉన్న సిబ్బంది చెప్పారు. మరుసటిరోజు వెళ్లగా నీవే టైర్లు కోసుకుని తిరిగి మమ్మల్ని అడుగుతావా అంటూ సదరు ప్రయాణీకుడిపై దౌర్జన్యం చేయడం విశేషం. పార్కింగ్ వాహనాల వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయి. అవి పని చేస్తున్నాయో లేదో తెలియడం లేదు. అలాగే తమకు నిర్దేశించిన ప్రదేశంలో కాకుండా అనధికారిక ప్రదేశాలలో వాహనాలకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే పార్కింగ్ లో వాహనాలకు ఎండా, వాన నుంచి రక్షణ కల్పించాల్సి ఉండగా కాంట్రాక్టర్ డబ్బు వసూళ్లపైనే తప్ప వాహనదారులకు ఎటువంటి సదుపాయాలు కల్పించడం లేదు. పార్కింగ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, కనీసం జవాబుదారితనం లేని పార్కింగ్ కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కన్స్యూమర్ కోర్టుకు వెళ్లి ఫిర్యాదు చేస్తామని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.

## నరేంద్రపురంలో కబ్జా గురైన భూములను పరిశీలించిన ఎమ్మార్వో సత్యనారాయణ



**అచ్చుతాపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మునగపాక మండలం చెర్లోపాలెం పంచాయతీ లో నరేంద్రపురం గ్రామంలో కొండ పోరంబోకు సర్వే నెంబరు 19 17 లో గల భూమి కొంతమంది భూ బకాసురులు కన్ను పడింది ప్రస్తుతం అచ్యుతాపురంలో ఇండస్ట్రియల్ కావడం వలన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కొండ ప్రాంతం ఎంచుకొని ఇక్కడ ఎటువంటి పొల్యూషన్ లేకపోవడం కారణము వలన ప్రభుత్వ భూములు నాయకులు కనుసైకిల్లో వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుంది ఒక ఎకరం భూమి కోటి పది లక్షలకు బేరం అవ్వగా నరేంద్రపురం ప్రజల దృష్టికి వెళ్లేసరికి వారిపై కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను అమ్మడమే జరిగింది వస్తున్న ఆరోపణపై బుధవారం మునగపాక తహసీల్దార్ సత్యనారాయణ పర్యటించారు సర్వేర్ ధనరాజు పాలుగోన్నారు తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతు ఏంక్వరీ వారు పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.


## NARSIPATNAM MUNICIPALITY

**TENDER NOTICE**

Roc.No.448/2020/E1 Dated 19.11.2025

Narsipatnam Municipality inviting the following Tenders on 'e'-procurement Platform under 15th Finance Grant

| Sl. No | Grant Name and No of Works | Tender Call | Total Value | Download Starting Date & Time | Download Ending Date & Time |
|---|---|---|---|---|---|
| 1 | 01 Work (15th Finance Commission) | 1st Call | Rs.11.01 Lakhs | 20-11-2025 by 11:00 AM | 03-12-2025 by 04:30 PM |

For details logon to https://tender.apeprocurement.gov.in/ Contact Ph. No.8008559277, 7702495544

Sd/- J.Surendra
Commissioner
Narsipatnam Municipality




# మహిళలు జర భద్రం : ఎస్ఐ అమ్మన్న దొర



**సీతంపేట నవంబర్ 19మేజర్ న్యూస్ :** మహిళలు ఇతర వ్యక్తుల మాయమాటలు నమ్మి మోసపోరాదని జర భద్రంగా ఉండాలని స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు పిలుపు నిచ్చారు. బుధవారం దేవనాపురం మహిళా మండల సభ్యులుకు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలు రవాణాకు దూరంగా ఉండాలని, అలాగే నేరాలకు పాల్పడరాదని ఎస్ ఐ హితవు పలికారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** వీరఘట్టం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ -పి.యం.కిసాన్ (2025-26) రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు,ఈ సందర్భంగా నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షానే ఉండి, వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని మరియు రైతుకు లాభ దాయకమైన గిట్టుబాటు ధర ఇచ్చే ఏకైక పార్టీ ఈ కూటమి ప్రభుత్వం అని తెలిపారు. రైతుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ పీవో పవర్ స్వప్నిల్ జగన్నాథ్, పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పడాల భూదేవి, వ్యవసాయ శాఖ అధికారులు మరియు వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన యువత ఆర్థికాభివృద్ధి సాధించాలి

### - ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్




**సీతంపేట నవంబర్ 19 మేజర్ న్యూస్ :** గిరిజన యువత చిన్న పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన సీతంపేట ఐటిడిఏ పరిధిలోని 20 మండలాలకు చెందిన గిరిజన యువతీ యువకులు, విడివి కె.సభ్యులు, ఎస్సు హెచ్ జిలుతో బుధవారం నిర్వహించిన వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా ఇస్తున్న జీవనోపాధి పథకాలు, స్వయం ఉపాధి పథకాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా తీసుకున్న రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించాలని అన్నారు. గిరిజన యువత వ్యాపారాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా సరైన ప్రణాళికలతో ముందుకు సాగితే ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. గిరిజన యువతకు రుణాల మంజూరులో బ్యాంకులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.

ఇటువంటి వర్క్ షాపులను శ్రీకాకుళం పార్వతీపురం జిల్లాల్లో మరిన్ని సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. రుణాల మంజూరులో గిరిజన యువతకు బ్యాంకులు సహకరించాలని సూచించారు. ఐటీడీఏ ద్వారా ఇచ్చిన రాయితీ రుణాలపై ఆధారపడకుండా బ్యాంకుల ద్వారా అధిక మొత్తంలో రుణాలు తీసుకుని సరైన ప్రణాళికలతో వ్యాపారం చేయాలని సూచించారు. అనంతరం శ్రీకాకుళం డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన యువతకు ప్రభుత్వం ఇచ్చే పథకాలు, బ్యాంకులిచ్చే రుణాలపై ఇటువంటి వర్క్ షాపులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం ద్వారా మరియు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే రుణాలకు డిఆర్డిఏ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.పార్వతీపురం పిడి సుధారాణి మాట్లాడుతూ బ్యాంకుల నుంచి లోన్ తీసుకునే ముందు మీరు చేసే బిజినెస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే వ్యాపారంలో ముందుకు కొనసాగగలమని సూచించారు. అనంతరం శ్రీకాకుళం, పార్వతిపురం మన్యం జిల్లాల లీడ్ బ్యాంకు మేనేజర్లు బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాలు రాయితీలపై యువతకు అవగాహన కల్పించారు. బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న పిఎం జేడివై, పిఎం ఈజీపీ మరియు ఇతర పథకాల గూర్చి యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎల్ డి ఎం విజయ్ స్వరూప్, శ్రీకాకుళం ఎల్డీఎం పి.శ్రీనివాసరావు, ఐటిడిఏ ఏపీవో ఎస్.వి.గణేష్, ఇండస్ట్రియల్ అధికారులు రఘునాథ్, దిలీప్ కుమార్ లు, డిఆర్డిఏ ఏజీఎంలు, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసరావు, పాలకొండ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి, వెలుగు డిపిఎం రమణ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి నాగభూషణం గారు మాట్లాడుతూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కొత్త కొత్త పుస్తకాలు చదవాలని సందేశాన్ని ఇచ్చారు. గ్రంథాలయ నిర్వాహకులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సంస్కృత పండితులు బౌరోతు శంకరరావు మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయం తరగతి ప్రతి విద్యార్థి వచ్చి తరగతి వారీగా పుస్తకాలు చదువుకోవడం విద్యార్థులకు అలవాటు ఉందని అలాగే రోజుకు ఒక తరగతి విద్యార్థులు వచ్చి పుస్తకాలు చదివి జ్ఞానాన్ని అభివృద్ధి పరుచుకుంటున్నారని ప్రతిదినము మార్గదర్శనం చేస్తున్నారని తెలియజేశారు. అన్ని తరగతులు విద్యార్థులు పుస్తక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ కుమార్ నారాయణ రావు, బాబురావు, హరికృష్ణ, విమల కుమారి హిందీ శంకరరావు, అప్పారావు ,షర్మిలారాణి, స్వర్ణలత ప్రసాద్, శరత్, పుస్తక ప్రదర్శనలో పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయమే... ప్రభుత్వ అభీష్టం..

### అభ్యంతరాలు వ్యక్తం అయితే పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై పునరాలోచన : మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి



**మక్కువ, నవంబర్ 19,( మేజర్ న్యూస్) :** ప్రజాభిప్రాయమే.. ప్రభుత్వ అభీష్టమని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం దుగ్గేరు గిరిజన ప్రాంతంలో 2000 మెగావాట్ల పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే.? ఈ నేపథ్యంలో పవర్ ప్రాజెక్టును నిర్మించరాదని వ్యతిరేకిస్తూ ఈ ప్రాంత గిరిజనులు, గిరిజనేతరలు బుధవారం నాడు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ని కలిసి తమ అభిప్రాయాలను తెలియజేశారు. తమ ప్రాంతంలో పవర్ ప్రాజెక్టు నిర్మించవద్దని ఎక్కడ ప్రజలు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముందు తమ అభిప్రాయాలను వెల్లడించారు. దుగ్గేరు ప్రాంత ప్రజల ప్రజాభిప్రాయాలను విన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందిస్తూ ఓర్పుగా విని స్పందించారు. ప్రజాభిప్రాయం మేరకే.. ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. ప్రజలు కోరితేనే ప్రాజెక్టును ప్రభుత్వం నిర్మిస్తుంది. అభ్యంతరాలు వ్యక్తమైనచో వాటిని గౌరవిస్తూ తగిన నిర్ణయం తీసుకుంటామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల సంకల్పాన్నే ముందుంచుతుందనీ, గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి సంధ్యారాణి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ సహకారంతో తోటపల్లిలో సెయిలింగ్ యూనిట్ ఏర్పాటు : ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిచెల్ వెల్లడి





**గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిచెల్ ఫౌండర్ ఆఫ్ ఇంటర్నేషనల్ హంస సెయిలింగ్ బోట్స్ పర్యటనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా లోని జంఝావతి, తోటపల్లి భారీ నీటిపారుదల ప్రాజెక్టులను బుధ వారం సందర్శించారు.ప్రాజెక్టుల సందర్శన అనంతరం క్రిస్ మిచెల్ తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న అనంతరం సమీపంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.పూజా కార్యక్ర మాల అనంతరం ఆలయ అర్చకులు రాచూరి గోపాలకృష్ణ తీర్థ ప్రసాదములను అందజేశారు.ఈసందర్భంగా క్రిస్ మిచెల్ ను జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం క్రిస్ మిచెల్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో తోటపల్లి పరిసర ప్రాంతాల్లో సెయిలింగ్ యూనిట్ (పడవను గాలి సహాయంతో నడప డం)ను ప్రారంభించే ఉద్దేశం ఉందని పేర్కొన్నారు. ఈయూనిట్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలోని చిన్నారులకు సెయిలింగ్ లో శిక్షణ ఇచ్చే ఆలోచన ఉన్నట్లు తెలియ జేయడం జరిగిందని సెయిలింగ్ ఇంటర్నేషనల్ రేస్ అధికారి తిమిటి శ్రీకాంత్ చతుర్వేది తెలిపారు.

# అతని వయస్సు 75 ఏళ్లు.. ఆ.. కావిడే అతని జీవనాధారం..!

## – భార్యను పెంచడం కోసం...అతని కృషి అభినందనీయం..



**తెర్లాం, నవంబరు 19 మేజర్ న్యూస్ :** రెక్కాడితే గానీ.. డొక్కాడని ఈ రోజుల్లో కట్టుకున్న భార్యను పెంచడం కోసం అత ను కష్టపడిన తీరు వర్ణనాతీతం.. చివరి దశ లో కొడుకులు పెంచుతారు అని భావించిన తలిదండ్రుల కు అతని జీవితమే ఒక ఉదాహరణ..ఇక వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని లోచర్ల గ్రామానికి చెందిన చింతా డ అప్పల స్వామి బడుగు బలహీన వర్గానికి చెందిన వ్యక్తి.. మాదిగ కులానికి చెందిన అప్పలస్వామి కి ఇద్దరు పిల్లలు కొడుకులకు పెళ్ళిళ్ళు చేసి ఒక ఇంటి వాడిని చేశాడు. రెక్కలు వచ్చిన కొడుకు తలిదండ్రుల వదలి తను దారి తను చూసుకున్నాడు. తలిదండ్రుల ను కంటికి రెప్పలా చూసుకుంటాడని ఆశ పడ్డాడు. కానీ అతని ఆశ అడియాస గామారింది. భార్య ఇంట్లో తప్ప కదలలేని స్థితి..కట్టుకున్నందుకు పెంచే భాధ్యత తీసుకోక తప్పదు కదా..అంటూ ఇనప ముక్కల వ్యాపారాన్ని ఎంచుకున్నాడు. గ్రామ సమీపంలో గల ఉన్న సరి గ్రామాలకు వెళ్లి పాత ఇనుప సామానులు కొనుగోలు చేసి వాటిని ఈ ఇనుము వ్యాపారికి అమ్మి వచ్చిన దాంతో ఇల్లు గడుపడం కోసం ఎన్ని కష్టాలు పడుతున్నారో చూసేవారికి ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. 75ఏళ్లు పైబ డిన ఆ వ్యక్తి సుమారు వంద కేజీల బరువు దాదాపు 10 కిలో మీటర్ల దూరం మోయడం నిజంగా వింతగా అన్పిస్తుంది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తప్ప ఎలాంటి అనారోగ్యం కూడా ఇంత వరకు తనకు రాలేదని సూర్య ప్రతినిధి దగ్గర చెప్పి వాపోయాడు. అయితే చన్నీలకు వేడినీళ్లు తోడ న్నట్టుగా..అతనికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఫించన్ మాత్రం..వస్తుందని తెలిపాడు.. ఫించన్ వచ్చినపుడు నీకెందుకు ఇన్ని కష్టాలు. హాయిగా దాంతో జీవనం సాగించవచ్చు గదా..అంటే ఫించన్ భార్య భర్తలకు ఎలా సరిపోతుందన నీ..చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే ఎవరు చూస్తారని..అందుకు ఇలా ఈ వృత్తిని ఎంచుకున్నా నని అతని దీన గాథ చెప్పి వాపోయాడు.. ఈ వయస్సులో అత నీ కష్టాన్ని గుర్తించేదెలా..ఇలా చివరి దశ లో ఎంతమంది .ఈ విధంగా కష్ట పడుతున్నారో.. ఆ దేవునికే..ఎరుక..!

# పరిశుభ్ర-పచ్చదనం గ్రామాల దిశగా సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా



**బాడంగి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ స్థానికీకరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో ముఖ్యంగా థీమ్-5 పరిధిలో పరిశుభ్రత మరియు పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీలను సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రస్థాయి మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ నవంబర్ 3 నుంచి 29 వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది దాని లో బాగంగా బుధవారం మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ ఆద్వర్యంలో అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలు అందించేందుకు మండల పరిషత్ సమావేశ భవనంలో రెండు పూటలా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల పరిశుభ్రత, చెత్తను సంపదగా మలచడం, పర్యావరణ స్థిరత్వం సాధన వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు.విజన్%-%2047 లక్ష్యాలను గ్రామస్థాయిలో అమలు చేయడానికి ఈ శిక్షణలు మేలుకలిగిస్తాయని ఎంపీడీఓ తెలిపారు.

# దేశ ఐక్యతను కాపాడాల్సింది యువతే : ఎమ్మెల్యే ఈశ్వరరావు



**చీపురుపల్లి నవంబర్ 19 మేజర్ న్యూస్ :** దేశ ఐక్యతను కాపాడాల్సింది యువతేనని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో పాటు రాజకీయ పార్టీల నేపథ్యంలో జరిగిన వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు జెండా ఊపి కార్యక్రమం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ తదితర ప్రతినిధుల సారధ్యంలో కళాశాల విద్యార్థులు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల శాసన సభ్యులు ఎన్ ఈశ్వరరావు మాట్లాడుతూ ఆపరేషన్ పోలో ద్వారా నిజాం రాజ్యాన్ని భారత్‌లో కలపడం చారిత్రక ఘట్టమన్నారు. కొంతమంది చదువుకున్న మూరు?లు వైట్‌కలర్ ముసుగులో దేశాన్ని విడగొట్టడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో యువత ఐక్యతను కాపాడాలన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డిఎస్పి రాఘవులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గద్దె బాబురావు, టీడీపీ మండలం అధ్యక్షులు రౌతు కాము నాయుడు, మెరకముడిదం వైస్ చైర్మన్ దాసరి శివ ప్రసాద్, కనక మహాలక్ష్మి దేవాలయ చైర్మన్ గవిడి నాగరాజు, మానవీయత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బీవీ గోవిందరాజులు, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు త్రినాద్ రామ్, గుర్ల బీజేపీ అధ్యక్షులు కనకరాజు, చీపురుపల్లి సీఐ జి శంకర్రావు, సర్కిల్ పరిధిలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీ ప్రముఖులు పలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకం : ఎ.రావివలస సర్పంచ్ శివారెడ్డి



**భోగాపురం, నవంబర్ 19: మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా, ఫీజులు అధికంగా పెరుగుతాయని పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరంగా వెళ్తుందని భోగాపురం మండలం ఎ.రావివలస సర్పంచు ఉప్పాడ శివారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని ఉప్పాడ పేట గ్రామంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను తప్పుబట్టారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని, ప్రజా నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దారుణమన్నారు.

ముందుగా గ్రామంలో నిర్వహించిన సభ అనంతరం ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరించడం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ నడుపూరు సత్యనారాయణ నాయుడు, సచివాలయ కన్వీనర్ బండారు సూరిబాబు, స్కూల్ చైర్మన్లు గాబు వెంకటరమణ, సీరపు రమణ, వార్డు మెంబర్ నారు సాయికుమార్, గ్రామ పెద్దలు, గృహ సారధులు, ఫీల్డ్ సూపర్వైజర్లు, బూత్ కమిటీ మెంబర్లు, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు బొప్పడాం విద్యార్థులు



**నెల్లిమర్ల, నవంబరు 19, మేజర్ న్యూస్ :** మండలంలో బొప్పడాం ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సూర్యరావు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం పలువురు అభినందించారు. సూర్యరావు మాట్లాడుతూ అండర్ 14,17,19 విభాగాలు నుంచి 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. అండర్ 14 విభాగం నుంచి అంబళ్ల సాయి మోక్షిత, తిరుమలరెడ్డి లలిత, ఇడదీశ రామలక్ష్మి, చందక పూర్ణచంద్రరావు, ఉల్లపు మనోహర్, తాళ్ళపూడి లోకేష్ ఎంపికైనట్లు వెల్లడించారు. అండర్ 17 విభాగం నుంచి కలిశెట్టి జోష్మి, అంబళ్ల పవిత్ర, రెడ్డి ప్రత్యూష, దుర్గాసి యామిని, పున్నాన చరణ్, లెంక అఖిల్, అమర తేజ స్వరూప్, చింతపల్లి హర్ష వర్ధన్, పతివాడ యశ్వంత్ కుమార్ అండర్ 19 విభాగం నుంచి కలిశెట్టి భాను ప్రసాద్, పంచాది దినేష్, పున్నాన అజయ్, కొప్పల మహేంద్ర, దన్నాన మణికంఠ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైట్లు చెప్పారు. ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు ఎం.ఈశ్వరరావు, పిఎంసి చైర్మన్ చందక స్వామినాయుడు, సర్పంచి అంబళ్ల కిరణ్ అభినందించారు.

# విద్యార్థులు స్పెషల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## – ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ



**బాడంగి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు బాడంగి మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆధార్ వివరాల్లో అవసరమైన మార్పులు చేయడానికి ఈ నెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నారు అని వాటిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయనఈ కార్యక్రమంలో భాగంగా, స్థానిక కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఆధార్ క్యాంపును ఎంపీడీవో పరిశీలించారుఈ శిబిరంలో సుమారు 45 మంది విద్యార్థులు తమ ఆధార్ కార్డుల్లో అవసరమైన సవరణలు చేయించుకున్నారు.అని ఆయన అన్నారు క్యాంపు నిర్వహణను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షించి, శిబిరాన్ని నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు అందించారు. 20 మరియు21 నా స్థానిక రెసిడెన్షియల్ స్కూల్‌లో, అనంతరం వచ్చే నాలుగు రోజులు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఈ ప్రత్యేక క్యాంపులు కొనసాగనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపాల్ జి.హరిత తదితరులు పాల్గొన్నారు.

# దశపర్ణి కషాయం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, నవంబర్ 19 (మేజర్ న్యూస్) :** కోడూరు గ్రామంలో ఎఫ్ఎమ్‌టీవై సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు దశపర్ణి కషాయం తయారీ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి సామూహికంగా 200 లీటర్ల దశపర్ణి కషాయం తయారు చేశారు.రసం పీల్చే పురుగులు, చిన్న-పెద్ద పురుగులు, దోమలు నివారణకు ఈ కషాయం ఎంతో ప్రయోజనకరమని సిబ్బంది వివరించారు. అన్ని పంటల్లో దీనిని వినియోగించవచ్చని, మొక్కల పెరుగుదలకు అవసరమైన సూక్ష్మ పోషకాలను ఇది అందజేస్తుందని తెలిపారు. అలాగే ఈ కషాయం ఆరు నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

## ఇనాం రైతులను ఆదుకోవాలి



**చీపురుపల్లి నవంబర్ 19 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి నియోజకవర్గంలో ఇనాం భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్‌కు చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇనామ్ దారులకు రావలసిన రాయితీలు రావట్లేదంటూ దీని కారణంగా రైతులు నష్టపోతున్నారని టీడీపీ నాయకులు జెసిపి వివరించారు. ఈ మేరకు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు కలిసి రైతులు మొరపెట్టుకోవడంతో జేసీతో సంప్రదించాలని సూచించడంతో పార్టీ నాయకులు దన్నాన రామచంద్రుడు, సనపతి శ్రీనివాసరావు, గొర్లి లక్ష్మణ, ఇజ్జిరోతు రాంబాబు జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఉన్నత అధికారులకు నివేదికను సమర్పించి సమస్యను వివరిస్తానని ఈ సందర్భంగా జేసీ చెప్పారని నాయకులు వివరించారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పశువైద్యాధికారి డాక్టర్ అవినాష్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలోని అన్ని గ్రామాలలో షెడ్యూల్ వారీగా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పెద మానాపురం పశువైద్యాదికారి అవినాష్ తెలిపారు. మండలం లోని దాసరపేట గ్రామంలో నిర్వహించిన పశువైద్యశిబిరంలోరైతులుకు సూచించారు. ఈసందర్భంగా పశువైద్య తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. శీతాకాలంలో పశుపోషణలో తీసుకోవాల్సిన జాగర్తలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలు గౌరవప్రదంగా ఉండాలి : ఎంపీడీవో స్వరూపారాణి



**భోగాపురం, నవంబర్ 19: మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో పచ్చదనం పరిశుభ్రత ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో స్వరూపారాణి తెలియజేశారు. భోగాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యదర్శులకు ఎల్‌ఎస్డిజిలు థీమ్ 5 కింద పరిశుభ్రత, పచ్చదనంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు శిక్షకులుగా వ్యవహించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై ఎల్ఈడి ద్వారా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కామేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సమావేశంలో ప్లాస్టిక్ బాటిల్లను ఇచ్చి ప్లాస్టిక్ రహిత సమాజం అంటే ఎలా...?

### – అధికారుల తీరును తప్పుబట్టిన సర్పంచులు



**పూసపాటిరేగ, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ సమాజం అంటారు, గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా చేయాలంటారు, గ్రామాలన్నీ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలంటారు.. ఇటువంటి ఉపన్యాసాల అన్ని చెప్పి సర్పంచుల సమావేశంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ పెట్టడమేమిటంటూ మూకుమ్మడిగా సర్పంచులంతా ఎంపీడీవో రాధిక తీరును తప్పుపట్టారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాధిక అధ్యక్షతన సుస్థిర గ్రామాల అభివృద్ధి పరిసరాల పరిశుభ్రత అన్న కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమం సర్పంచులకు బుధవారం జరిగింది. గ్రామాలను ఎలా అభివృద్ధి చేయాలి, వనరులను ఎలా పెంచుకోవాలి, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలపై వీడియో దృశ్యమాలిక ద్వారా ఎంపీడీవో రాధిక వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి సర్పంచు సహకరించాలని ఎంపీడీవో రాధిక అన్నప్పుడు సర్పంచులు మూకండుగా గొంతు ఎత్తి ప్రభుత్వ తీరుతో పాటు అధికారుల తీరును కూడా తప్పుపట్టారు. ప్లాస్టిక్ నిషేధించాలని అధికారులుగా మీరే చెబుతారు అలాంట ప్పుడు ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లను సమావేశంలో ఎందుకు పెట్టారు అంటూ ఎంపీడీవో రాధికను ప్రశ్నించారు. మీరు చెప్పడం కాదు. మీరు ఆచరించి ప్లాస్టిక్ లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు అధికారులపై కూడా ఉందని పలువురు సర్పంచులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ లేకుండా చూడాలి, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు వంటి వాటిని దృశ్యమాలిక ద్వారా వివరిస్తే సరిపోదని సాక్షాత్తు జిల్లా కేంద్ర కలెక్టరేట్ పరిసరాలే ప్లాస్టిక్ వినియోగం ఎంత అధికంగా ఉందో అర్థమవు తుందని, అటువంటప్పుడు గ్రామాల్లో ప్లాస్టిక్ రహితంగా రోల్డ్ మోడల్‌గా ఎలా ఉంటుందని ఎంపీడీవోను నిలదీశారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న రీతిలో ఎంపీడీవో మాట్లాడితే సరిపోదని, ప్రభుత్వమే దీనిపై జీవో ఇస్తే ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించేం దుకు సాధ్యపడుతుందన్న ఆశా భావాన్ని సర్పంచులు వ్యక్తం చేశారు. పాలిథిన్ కవర్లతో పాటు ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ బాటిల్ వంటి ఉత్పత్తులకు ప్రభుత్వం ఎలా అనుమతిస్తుందని ప్రభుత్వం ఈ విధంగా ఉత్పత్తులకు అనుమతి ఇవ్వడం వలన గ్రామాల్లో ప్లాస్టిక్ విచ్చలవిడిగా పెరిగిపోయి ఆ వ్యర్ధాలను డంపింగ్ యార్డుకు తరలించేందుకు తలకు మించిన భారం ఏర్పాటుతోందంటూ సర్పంచులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే పంచాయతీ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి మళ్లింపు వలన పూర్తిస్థాయిలో వీధి దీపాలతో పాటు పారిశుధ్య నిర్వహణ కష్టతరంగా మారుతుంది అంటూ సర్పంచులు తమ మనోవేదనను వ్యక్తం చేశారు. పంచాయతీల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లకు కూడా రోజుకు 200 కూడా గిట్టుబాటు దక్కడం లేద, కనీసం ఆ గ్రీన్ అంబాసిడర్ మరణిస్తే ఇన్సూరెన్స్ కూడా వర్తించలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడినప్పుడు గ్రీన్ అంబాసిడర్లు కూడా పనిచేసేందుకు ముందుకు రావడం లేదని అభిప్రాయాన్ని సమావేశంలో ఎంపీడీవోకు సర్పంచులు పంచాయితీల్లో ఉన్న సమస్యలను వివరించారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే లోకం మాధవి







**పూసపాటిరేగ, నవంబరు 19, మేజర్ న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వంలో రైతులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారని, ఎన్డీఏ కూటమీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ప్రాధాన్యమిస్తూ రైతులను రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. నెల్లిమర్ల తెదేపా ఇన్చార్జ్, మార్క్ పెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజుతో కలిసి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం మండలంలోని కుమిలి గ్రామంలో బుధవారం జరిగింది ఈ కార్యక్రమం తెదేపా రాష్ట్ర నాయకుడు తల్లి ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ విజయోత్సవ సభకు ఎనిమిది వందల మంది వరకు రైతులు హాజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించే వీడియో కాన్ఫరెన్ను కూటమి నాయకులు, రైతులు తో కలిసి ఎమ్మెల్యే మాధవి తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ హయాంలో పంటలు సాగు విస్తీర్ణత పెరగడంతో పాటు రైతులకు ప్రకృతి వ్యవసాయంతో పాటు వ్యవసాయ రంగంలో సాంకేతికతను జోడించి పంటలు దిగుబడి పెంచే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయ పంటల సాగును జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ సాగును పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కూడా పెంచడమే కాకుండా రైతులకు కావలసిన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, ఎరువులను వినియోగించే డ్రోన్ల వరకు రైతులకు కల్పించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను రైతులకు వివరించారు. రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని కూటమి ప్రభుత్వ హయాంలో వరి పంటల సాగు పెరగడమే కాకుండా వరి దిగుబడులు పెరగడం కూడా రైతుల్లో సంతోషమే వ్యక్తమవుతున్న విషయాన్ని కు కర్రోతు వివరించారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్న విషయాన్ని సభాముఖంగా కర్రోతు స్పష్టం చేశారు. నెల్లిమర్ల నియోజకవర్గం సంబంధించిన రూ.18 కోట్ల చెక్కు రూపంలో రైతులకు ఎమ్మెల్యే మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నాయకులు దల్లి ముత్యాల రెడ్డి,డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు, ఏఎంసి ఉపాధ్యక్షురాలు బాసి దుర్గ, చలుమోలు వెంకటరమణ, కూటమి నాయకులు కోట్ల రఘు, పతివాడ శ్రీనివాసరావు, జలపారి శివ, పలువురు సర్పంచులు, కూటమి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి : కరపత్రం ఆవిష్కరించిన సిఐటియు



**బొబ్బిలి, నవంబర్ 19: మేజర్ న్యూస్ :** స్వాతంత్ర ఉద్యమం వారసత్వంలో ఐక్యత పోరాటం నినాదంతో 1970లో పుట్టిన సీఐటీయూ 1974 చారిత్రాత్మక రైల్వే పోరాటం నుంచి నేడు కొనసాగుతున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం వరకు అన్ని పోరాటాల్లో ను అగ్ర భాగాన నిలిచిందని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకర్రావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేసి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నది. 8 గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. నిత్యవసర వస్తువులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతున్నారు. విద్యా వైద్యమును వ్యాపారమై చేశారు. మూతపడిన పరిశ్రమలు తెరిపించాలని ఉపాధి కల్పించాలని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని స్కీం వర్కర్స్ కు కనీస వేతనాలు ఇచ్చి ప్రభుత్వం ఉద్యోగాలుగా గుర్తించాలని, ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దుచేసి జిపిఎస్ అమలు చేయాలని పిఆర్సి వెంటనే ప్రకటించాలని భవన నిర్మాణ, ఆటో, హమాలీ షాప్ ఎంప్లాయిస్ మొదలైన అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియు పోరాడుతున్నది. లౌకికతత్వం మతసామరస్యం రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేస్తున్నది. మా దేహం మొక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం నినాదంతో దేశ సమైక్యతకై నిలబడింది. ఇంతటి మహెూన్నత ఆశయం కలిగిన సిఐటియు 18వ మహాసభలు విశాఖపట్నంలో జరుగుచున్నవి ఈ మహాసభను జయప్రదం చేయాలని ప్రజానీకాన్ని కార్మిక ఉద్యోగ వర్గాలను కోరారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన దంతులూరి అలేఖ్య



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 19: మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన స్థానిక కే.ఎల్. పురంలో గల శ్రీ లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని దంతులూరి అలేఖ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.పద్మజ బుధవారం అభినందించారు ఇటీవల గుమలక్ష్మీపురంలో జరిగిన అండర్ – 14 వాలీబాల్ పోటీల్లో దంతులూరి అలేఖ్య అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ నెల 22, 23, 24 వ తేదీల్లో నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు.

# గ్రామస్థుల భాగస్వామ్యంతోనే ఉపాధి పనులు గుర్తింపు సాధ్యం : ఉపాధి హామీ ఏపీడీ



**లక్కవరపు కోట నవంబర్ 19 (మేజర్ న్యూస్) :** ప్రతి గ్రామం లోని గ్రామ ప్రజలు రైతుల భాగస్వామ్యం తో మాత్రమే అవసరం అయినా పనులు గుర్తింపు సాధ్యం అవుతుంది అని ఉపాధి హామీ ఎస్ కోట క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై పద్మజ అన్నారు బుధవారం మండలం లోని రంగరాయపురం గ్రామం లో జరిగిన ఉపాధి హామీ పనులు గుర్తింపు కై జరిగిన ప్రాథమిక గ్రామ సభలో ఆమె ముఖ్య అతిదిగా ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం గ్రామంలోని వారు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలి పోకుండా ఆయా గ్రామాలలో ప్రజలకు ఉపాధి కల్పించడం తో పాటు ఆయా పనులు ద్వారా గ్రామాభివృద్ధి కూడా జరగాలి అనేది ముఖ్య లక్ష్యం అని 2026-27 సంవత్సరాలకు సంబందించిన పనులు ఈ సభ ద్వారా గ్రామస్తులు నుంచి తెలుసుకుని సంబందించిన పనులు ప్రతి పాదనలు ప్రభుత్వంకి ఇప్పుడు పంపించడం జరుగుతుంది అని ప్రభుత్వం ఇచ్చిన శాంక్షన్ ఆధారంగా ప్రాధాన్యత క్రమం లో పనులను ఉపాధి కూలీలతో చేయించి వారికి వేతనాలు అందించడం జరుగుతుంది అని అన్నారు ఇప్పటి వరకు ఎల్ కోట మండలంలో 45 కోట్ల 74 లక్షల ఆరు వేలు రూపాయల కి సంబందించిన పనులు మంజూరు అయి పనులు కొనసాగుతున్నాయి అని ఏ పి డి తెలిపారు గ్రామంలోప్రభుత్వం సూచించిన పనులు తో పాటు గ్రామస్తులకు అత్యవసరం అయిన పనులు ఈ గ్రామ సభ ద్వారా గుర్తించడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కరెడ్ల రామ లక్ష్మి మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు ఎంపిటిసి కలవల పల్లి సత్యవతి జగ్గన్న దొర ఎల్ కోట ఏ పి ఓ విజయ లక్ష్మి జే ఈ కె.వరలక్ష్మి టిఏలు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కొట్యాడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 999 దీపారాధన



**లక్కవరపు కోట నవంబర్ 19 మేజర్ న్యూస్) :** మండలం లోని కొట్యాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అమావాస్య సందర్భంగా 999 దీపాలతో ఆలయ ధర్మకర్త అయిన కొట్యాడ మహేష, కంచర్ల సర్వారాయుడు, కొట్యాడ అచ్చిబాబుల ఆధ్వర్యంలో ఈ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్తీక మాసం సందర్భంగా ఈ ధార్మిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అని ధర్మ కర్త మహేష్ తెలిపారు.

### గ్రామ పంచాయతీల్లో అపారిశుద్యం నిర్మూళనకు

## ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

**– ఎంపీడీవో రత్నం**



**రామభద్రపురం, నవంబరు 19 (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీల్లో అపారిశుధ్యం నిర్మూళనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో రత్నం కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యంగా ఈ అపారిశుధ్యం వలన దోమలు పెరిగిపోయి అంటురోగాలు ప్రబలుతున్నాయని, ప్రతీ ఒక్కరూ ఈ అపారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో తడి, పొడి చెత్తలను వేరుచేసి ఎస్ డబ షీసీలకు తరలించాలన్నారు. దీనివలన వర్మి కంపోస్టు తయారు చేయడమే కాకుండా గ్రామాల్లో చెత్తను నిర్మూళించవచ్చునన్నారు. జిల్లా రిసోర్సు పర్సన్ తమ్మిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ టీమ్-5లో భాగంగా గ్రామ పంచాయతీలో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవోటీ రామరాజు, మండల పరిషత్ ఏవో సన్యాసిరావు, సీనియర్ అసిస్టెంట్ చొక్కావు శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టక్కిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**రామభద్రపురం, నవంబరు 19 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కొట్టక్కి గ్రామ పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు బుధవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వీధికాలువల్లో పూడికతీత పనులు పెద్ద ఎత్తున చేపట్టారు. అలాగే గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకు లను క్లోరినేషన్ చేయించారు. ముఖ్యంగా ప్రజలు ఈ అపారిశుధ్యం నిర్మూళనలో భాగస్వాములు కావాలని సూచించారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### కార్యదర్శులకు కమిషనర్ నల్లనయ్య హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 19: మేజర్ న్యూస్ :** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వార్డు సచివాలయాల కార్యదర్శులను నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య హెచ్చరించారు. నగరంలోని 1,2,4 నెంబరు గల వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టికను, రికార్డులను, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీలను పరిశీలించిన ఆయన విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా సచివాలయాల పరిధిలో ఉన్న ప్లాస్టిక్ దుకాణాలను ఎన్నిసార్లు తనిఖీ చేశారు. ఎంతమేరకు అపరాధ రుసుం విధించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై సంబంధిత కార్యదర్శులు సరైన సమాధానం చెప్పకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆస్తి పన్ను, నీటి ఛార్జీల వసూళ్లలో తోపాటు వెల్ఫేర్, ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు పురమిత్ర యాప్ లను ఎంత మందితో డౌన్లోడ్ చేయించారన్న విషయాలపై ఆరా తీశారు. హెల్త్ సెక్రెటరీలు ఫీవర్ సర్వేలను ఏ విధంగా చేస్తున్నారన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ సక్రమంగా విధులు నిర్వర్తించేలా చొరవ చూపాలని అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు.

## హెల్మెట్ వాడకంపై భారీ ర్యాలీ





**రామభద్రపురం, నవంబరు 19(మేజర్.న్యూస్) :** హెల్మెట్ వాడకంపై మండల కేంద్రంలో బుధవారం ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ న ఎంచి మొదలైన ఈ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ వెలమల ప్రసాద్ మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇటీవల కాలంలో హెల్మెట్ లేని కారణంగా ఎంతోమంది రోడ్డు ప్రమాదం జరిగి మృత్యువాత పడుతున్నారని, దీనివలన ఆ కుటుంబాలు నాశనం అయిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికే పోలీసు శాఖ ద్వారా ఎన్నోసార్లు హెల్మెట్ వాడకంపై హెచ్చరిస్తున్న చాలా మంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ నిర్లక్ష్యమే పెనుశాపంగా మారుతుందని హెచ్చరించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్లో హెల్మెట్ వాడకంపై వాహనచోదకులతో ప్రతిజ్ఞ నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, మండల రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## సహాయ "నిధి".. మరువలే "నిధి"

### సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు



**భోగాపురం, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** పేద ప్రజల పాలిట సీఎం సహాయనిధి ఒక ఆర్థిక భరోసా అని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. బుధవారం మండలంలోని పోలిపల్లి గ్రామంలో మండలంలోని పోలిపల్లి గ్రామంలో కొందరి పౌరుల ఆరోగ్య సమస్యలు, వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. వీరిలో నెల్లిమర్ల మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన గొర్లె శోభకి రూ 90,266, భోగాపురం మండలం, చేపల కంచేరు గ్రామానికి చెందిన అరజల్ల సాత్విక్కి రూ.60,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రి, పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామి రెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు మైలపల్లి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు



**విజయనగరం టౌన్, నవంబరు 19, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఏడుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ రావు తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలి లో సీనియర్ , క్యాడెట్ జాతీయ స్థాయి పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పోటీలకు విజయనగరం జిల్లా నుండి రాష్ట్రం తరపున ఏడుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు.అనంతపూర్ జిల్లాలో ఇటీవల రాష్ట్రస్థాయి జరిగిన పోటీల్లో జిల్లాకు చెందిన ఈ క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ రావు, జనసేన నేత ఆదాడ మోహన్, కోచ్లు యశస్విని, చైతన్య అభినందించారు.జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## చొరబాటుదారుల నిలువరించడమే లక్ష్యం : డీఎస్పీ గోవిందరావు



**భోగాపురం, నవంబరు 19: మేజర్ న్యూస్ :** సముద్ర మార్గంలో చొరబాటుదారుల నివారణే ప్రధాన ధ్యేయంగా, అన్ని మార్గాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని డిఎస్పి గోవిందరావు వెల్లడించారు. బుధవారం సాగర్ కవచ్ కార్యక్రమంలో భాగంగా సీఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐలు ఎస్సైలు, సుమారు 120 మంది సిబ్బందితో భోగాపురం, పూసపాటిరేగ మండలాల ప్రధాన కూడళ్ళలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా అటు ఇటు రాకపోకలు చేసినట్లయితే వారిని గుర్తించి పట్టుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సిఐ రాజు, ఎస్సైలు వి.పాపారావు, సూర్యకుమారి, మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్





**పాచిపెంట, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** మండలంలో పి.కోన వలస గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం అపరిశుభ్రతగా ఉండటం పట్ల జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి ప్రిన్సిపాల్ పై మండిపడ్డారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం పాచిపెంట మండలం పి.కోనవలసలోని వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతులు గృహంలోని వంట గదిలో నెలకొన్న అపరిశుభ్రతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు నివసించే ప్రాంతాలు, వంటశాల, మరుగుదొడ్లు మరియు పరిసరాలు ఎళ్లవేళలా పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇకపై ఇటువంటి వాతావరణం కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**చీపురుపల్లి నవంబర్ 19 మేజర్ న్యూస్ :** రాజం నుంచి చీపురుపల్లి వచ్చే రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. గరివిడి మండలం బీజీ పాలెం గ్రామం జంక్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చీపురుపల్లి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని అదే దిశగా వస్తున్న వెనుక నుండి వేగంగా నిర్లక్ష్యంగా వస్తున్న బోలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చీపురుపల్లి సిఐ జి.శంకరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరావు ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. మృతుడిని జమ్మాన వెంకట రమణగా గుర్తించారు. గాయపడిన ఎస్.హరీష్ వీరిద్దరూ రాజం పట్టణానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.

## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం : జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు



**గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు వెల్లడించారు.మండల పరిధిలోని గొట్టి వలస గ్రామ పంచాయతీలో బుధవారం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావు గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ రామ్ తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు గ్రామంలోని ఆయా వీధులలో పర్యటించి పరిసరాలను పరిశీలించడం తోపాటు పారిశుద్ధ్యం మెరుగుకు సంబంధించి తగు సూచ నలు సలహాలను అందజేశారు.అదే విధంగా గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు పరిశీలన చేశారు.అనంతరం జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటూ మిగిలిన వారికి స్ఫూర్తిగా ఉండాలని కోరారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ బండిలో మాత్రమే వేయాలన్నారు.గ్రామ పంచా యతీలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలు ఆదాయము ను సమకూర్చుకోవాలని డిపిఓ కొండలరావు తెలిపారు.గ్రామాల్లో సేకరించిన తడి చెత్త పొడి చెత్తను వేరు వేరుగా వేయాల్సి ఉందన్నారు. షాపుల యజమానులు విధిగా షాపుల ముందు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అంతనరం డిపిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ఎప్పటి కప్పుడు పారిశుధ్యమును మెరుగు పరిచేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.పక్కా కాలు వల్లో కూడికలు తొలగించిన అనం తరం దోమల నివారణకు బ్లీచింగ్, ఫినాయిలు వేయించడం జరుగు తుందన్నారు. రక్షిత మంచి నీటి పథకాలు, మంచినీటి బోరు బావుల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరుగుతుందన్నారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను పెంపొందించడమే ఏటిఎల్ ప్రధాన లక్ష్యం

### జిల్లా సైన్స్ అధికారి గిరడ లక్ష్మణరావు పర్యవేక్షణలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌పై మూడు రోజులు వర్క్ షాప్



**గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్:** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఎంతగానో దోహదపడతాయని యునిసెఫ్ సలహాదారులు టి సుదర్శన్ అన్నా రు.గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో జిల్లా సైన్స్ అధికారి గిరడ లక్ష్మణరావు పర్యవేక్షణలో అటల్ టింకరింగ్ ల్యాబ్ పై గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి ఆధ్వర్యంలో బుధవారం నుంచి మూడు రోజులు పాటు జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా పాల్గొన్న యునిసెఫ్ సలహా దారులు టి సుదర్శన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణ పట్ల అదే విధంగా సృజనాత్మకతను వెలికి తీసే విధంగా తీర్చిదిద్దడానికి కావలసిన నైపుణ్యా లు మరియు మెలకువలు తెలుసు కునేందుకు ఈశిక్షణా కార్య క్రమం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు.డీ ఎస్ ఓ లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశమును వికసిత్ భారత్ వైపు అడుగులు వేసేలా ప్రతి విద్యార్థిని తయారు చేయాలని పేర్కొన్నారు.ఎన్నో కొత్త ఆవిష్కరణలను విద్యార్థుల నుండి వెలికి తీసే బాధ్యతను ఉపాధ్యాయు లు తీసుకోవాలని కోరారు.పార్వతీ పురం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె ఈశ్వరరావు మాట్లాడుతూ దేశ విదేశాల్లో మన ప్రగతి దశదిశల వ్యాపించేలా బాధ్యతాయుతమైన నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎన్ జి సి డి సిజి రాజారావు మాట్లా డుతూ అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని సమస్య పరిష్కారాలను అధునాతన రీతిలో పరిష్కరించుకోవాలని వివరించారు. ఈకార్య క్రమంలో రమేష్, వంశీ, స్కిల్ టోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చెందిన కిరణ్, గురుకుల కళాశాల ఉపాధ్యాయులు మరడాన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత మదుపులకు రూ.20 వేలు ఇచ్చే ఏకైక ప్రభుత్వం

**– రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన మంత్రి – జిల్లాలో 1,22,260 మంది రైతుల ఖాతాల్లో రూ.83.32 కోట్లు జమ**

**– సాలూరు నియోజకవర్గంలో 31,531 మంది లబ్ధిదారులకు గాను రూ. 21.37 కోట్లు విడుదల – రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**





**పాచిపెంట, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** అన్నదాత మదుపుల కొరకు ఆలోచన చేసి ఏటా రూ. 20వేలు ఇచ్చే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. బుధవారం పాచిపెంట మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కడ బటన్ నొక్కగానే ఇక్కడ రైతుల ఖాతాలలో డబ్బులు పడిపోయాయని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతుండగానే డబ్బులు పడిపోవడం అదే కూటమి ప్రభుత్వమని చెప్పారు.

అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన 7 వేల రూపాయలు వేసుకున్నామని గుర్తు చేశారు. ఈ రోజు మరలా రెండో విడత కింద 7 వేల రూపాయలు వేసుకుంటున్నట్లు చెప్పారు. మరో మూడు మాసాల్లో మళ్ళీ 6 వేలు మూడో విడత అందజేసి, మొత్తంగా. 20 వేల రూపాయల్ని అన్నదాతకు మదుపుల నిమిత్తం అందిస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం ఇదని పేర్కొన్నారు. రైతులందరికీ మదుపులకు డబ్బులు కావాలని, రైతుల ఖాతాల్లో డబ్బులు పడితే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో నిన్న మనం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. 24 గంటల్లో డబ్బులు పడతాయంటే, కేవలం రెండు గంటలు మూడు గంటల్లోనే ఖాతాల్లో పడినటువంటి రైతులు కూడా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రతి నీటి ప్రాజెక్టులో కూడా చేప పిల్లలు వేసుకోవడానికి రెడీ చేసుకున్నామని, . నిన్ననే వెంగళరాయ సాగర్ ప్రాజెక్టులో 4 లక్షల చేప పిల్లలు వేసుకోవడం కూడా జరిగిందని తెలిపారు. సాలూరు నియోజకవర్గంలోని మక్కువలో 7,500 మందికి ఈ రోజు అకౌంట్ లో డబ్బులు పడ్డాయని, సాలూరు మండలం, టౌన్ కలిపి దాదాపు 11, 078 మందికి డబ్బులు పడినట్లు చెప్పారు. పాచిపెంటలో 5,881 మందికి, అలాగే మెంటాడలో 7,280 మందికి డబ్బులు పడ్డాయని, మొత్తంగా సాలూరు నియోజకవర్గంలో 31,531 మందికి ఈ రోజు డబ్బులు జమ కాబడినట్లు మంత్రి వివరించారు. ఇంతమంది రైతుల ఇళ్లల్లో ఈ రోజు దీపం వెలుగుతుందని, కుటుంబాల్లో ఆనందం ఉంటుందన్నారు.

ఈ రోజు మొత్తంగా 22 కోట్ల రూపాయలు కేవలం మన సాలూరు నియోజకవర్గంలో డబ్బులు జమకాబడిన విషయాన్ని ప్రస్తావించారు. పాలకొండ నియోజక వర్గంలో 33 వేల మంది, కురుపాం నియోజక వర్గంలో 39 వేల మంది, పార్వతీపురం నియోజక వర్గంలో 26 వేల మంది, సాలూరు నియోజక వర్గంలో 31,500 మంది వెరసి 83.32 కోట్లు జిల్లాలో జమ అయినట్లు మంత్రి తేల్చిచెప్పారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే మొదటి విడత నిధులు జమకాబడ్డాయని, రెండో విడత నిధులు కూడా కొందరి రైతుల ఖాతాల్లో నిధులు జమ కాబడటంతో రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, ప్రతీ రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు.

పంటలకు, పచ్చదనానికి, సహజ సిద్ధంకు మారుపేరుగా ఉండే ఈ జిల్లాలో ఒకే పంటను వేయడం వలన రైతులు నష్టపోతున్నారని అన్నారు..ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలని, నానో యూరియా, డిఏపిల వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చుని గుర్తుచేశారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, వాటిని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారీల మాటలు విని మోసపోవద్దని, రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వమే కల్పించి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. తద్వారా రైతులు గిట్టుబాటు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి ప్రమీల, మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్, ఎంపీటీసీలు పల్లెడ ఉమామహేశ్వరరావు, దండి ఏడుకొండలరావు, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, జాయింట్ డైరెక్టర్ , అగ్రికల్చరల్ ఏడి, మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే ప్రభుత్వానికి ఆశీర్వచనం

– అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు – రైతులు ఖాతాల్లోకి "అన్నదాత సుఖీభవ"నగదు జమ
– రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...ఎంపీటీసీ సత్తిబాబు



**గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనమని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధి లోని చిలకాం గ్రామంలో బుధవారం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ద్వారపురెడ్డి గౌరమ్మతో కలిసి విలేక రులతో మాట్లాడారు.రైతులకు అవస రమైన వ్యవసాయ పెట్టుబడుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ తో పాటు అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించిన నిధులు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీలు విడుదల చేయడంతో అన్నదాతలు ఎంతో ఆనందంతో ఉన్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడు వేల రూపాయలను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగింద న్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలు అమలు చేయడం జరుగుతుందని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ పేర్కొ న్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నా రు.అర్హులైన ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ పథకమును అందజేయడం జరుగుతుందని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు వెల్లడించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ముస్తాబు కార్యక్రమం : ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్తాబు కార్యక్ర మమును నిర్వహించడం జరుగుతుందని గరుగుబిల్లి, రావివలస ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్ రౌతు లక్ష్మీ అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి,గరుగుబిల్లి తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన "ముస్తాబు" కార్యక్రమమును పరిశీలించారు.ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలు చక్కగా ఉండేలా అంగన్వాడి వర్కర్లు తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు.అదే విధంగా అంగ న్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు భోజనాల ముందు చేతులు శుభ్రం చేయించాలన్నారు.అనంత రం ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను నేర్పడం జరుగుతుందన్నారు.ఈకార్యక్ర మంలో అంగన్వాడీ వర్కర్లు మర్రాపు సావిత్రి, పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములకు రక్షణ కల్పించి, సాగు హక్కు ఇవ్వాలి : సిఐటియు జిల్లా నాయకుల రెడ్డి వేణు



**సీతానగరం నవంబర్ 19 మేజర్ న్యూస్ :** ఏనుగుల జోన్ ప్రాంతం పర్యటన అప్పయ్యపేట కొండపై భూములు సాగు చేస్తున్న వారికి ప్రజాసంఘాల నాయకులు గతంలో బాధితులకి ప్రభుత్వం అధికారులు ఇచ్చిన హామీ అమలులో లోపాలను పరిశీలించడం జరిగింది.జోన్ పనిలో ఉన్న ఫారెస్ట్ ద్వారా రేంజరు డిఎఫ్ఓ జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసి సాగు దారులకు న్యాయం చేయాలని, సమస్యలు హామీలు చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనుగులు తెచ్చి పెట్టడం వలన ఆ కొండపై 50 ఏళ్లుగా మొక్కలు నాటి పెంచి సాగు చేసుకుంటున్న జీడి, టేకు, మామిడి,సరుగుడు తదితర చెట్లను పెంచుకుని బ్రతుకుతున్నారు.నిరుపేద, గిరిజనులు, ధళితులు, పేద బీసీ రైతులు ఉన్నారు. గిరిజనులు 10 కుటుంబాలకు అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, మిగిలిన వారికి లీజు పట్టాలు ఇచ్చారు, వాటితో జీవనం సాగిస్తున్నారు. వీరికి నష్టపరిహారం, ఫలసాయం పొంది ఆ చెట్లులపైహక్కు కొనసాగించాలని, పెంచు కున్న జీడి, సరుగుడు, తదితర మొక్కలు నరికి వేసి, ఏనుగులకు గడ్డి పెంచిన పేదల భూములకు ఏనుగుల జోన్ ప్రాజెక్టు నుండి ఆర్ధిక సహాయం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాయి రాము,గవర వెంకటరమణ, అప్పారావు సంభంగి పరమేశు, రాము తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలి : మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్





**గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదే విధముగా ప్లాస్టిక్ విని యోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి,ప్రత్యామ్నా య మార్గాలను అనుసరించాలని మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ అన్నారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం పంచాయతీరాజ్ మరి యు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రమైన గ్రామంపై మూడు రోజులు పాటు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ మాట్లాడారు.పచ్చద నం మరియు పరిశుభ్రమైన గ్రామా లుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమని తెలిపారు. కిరాణా షాపులు, టీ దుకాణాల ముందు విధిగా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకోవాలని తెలియ జేశారు.అదే విధముగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ విని యోగానికి స్వస్తి పలికి ప్రత్యామ్నా యంగా మార్గాలు అనుసరించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తుందని వీటికి ప్రత్యామ్నా యంగా క్లాత్ మెటీరియల్ తో తయారైన సంచులు,పేపర్ కవర్స్, మెటల్,స్టీల్ వాటర్ బాటిల్స్ విని యోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎంపీడీవో జి.పైడితల్లి మాట్లాడుతూ ప్లాస్టిక్ క్రమేణా చిన్న మైక్రో ప్లాస్టిక్ గా విచ్ఛిన్నమై నీరు,గాలి, ఆహారం ద్వారా మనలో ప్రవేశించి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపు తుందన్నారు.ప్రస్తుతం ఎదుర్కొంటు న్న ప్రాణాం తక వ్యాధి క్యాన్సర్ కు ప్రధాన కారణ భూతం ప్లాస్టిక్ కాలుష్యమని తెలిపారు.ప్లాస్టిక్ ప్యాకింగ్ తో ఉన్న వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం ఎక్కువ అనర్థం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కలిశెట్టి ఇందుమతి, బోను చంద్రినాయుడు, ముదిలి దుర్గాప్రసాద్, బొత్స అప్పుడు, గ్రామపంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు,తిరుపతి భాస్కర రావు, సూరు శ్రీనివాసరావు,మరిశర్ల భార్గవ్ రామ్ ,నీరస రవికుమార్, బొంతల వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అధికారులకు ఘన సన్మానం



**గరుగుబిల్లి నవంబర్ 19 మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారో త్సవాలు సందర్భంగా నిర్వహిం చిన మహిళా దినోత్సవం సంద ర్భంగా మండలంలోని మహిళా అధికారులకు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరడపల్లి పైడితల్లితో పాటు గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం.తేజస్విని తదితర మహిళా అధికారులకు శాఖ గ్రంథాల నిర్వాహకులు నల్ల మధుసూదనరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రంథాలయాల్లో పోటీపరి పరీక్షలకు ఉపయోగపడే ఎన్నో రకాల పుస్తకాలు ఉన్నాయని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సాంప్రదాయాలపై ముగ్గులు పోటీలు





**సీతంపేట నవంబర్ 19 మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా బుధ వారం పిల్లలకు ముగ్గుల పోటీ పెట్టడం జరిగింది. స్థానిక గవర్న మెంట్ హైస్కూల్లో సుమారు 40 మంది విద్యార్థిని, విద్యా ర్థులు ముగ్గుల పోటీ పెట్టడం జరిగింది. విజేతలకు గ్రంథాలయ వారోత్స వాల ముగింపు రేపటి రోజున బహు మతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట రావు,స్కూల్ అసిస్టెంట్లు పార్వతి, శివకుమార్, కృష్ణ వేణి, అభిమన్యు, వెంకట రత్నం, ప్రసన్న కుమారి గౌరీ శంకర్ పాల్గొన్నారు.గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకోవడానికి పిఫోర్ : ఎంపీడీవో



**చీపురుపల్లి నవంబర్ 19 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న పి.ఫోర్ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడానికి సహాయ పడుతుందని ఎంపీడీవో ఇప్పలవలస సురేష్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల పి ఫోర్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, ప్రత్యేకించి దత్తతను తీసుకోవడానికి పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఆయన వివరించారు. చీపురుపల్లి మండల పరిధిలో ఇప్పటికే 138 బంగారు కుటుంబాలను గుర్తించగా వారికి సహకారం అందించుటకు పలు కంపెనీ యాజమాన్యాలు సుమారుగా 150 ముందుకు వచ్చాయన్నారు. నియోజకవర్గ పరిధిలో బంగారు కుటుంబాల సంఖ్యను పెంపుదల చేయుటకు సిబ్బంది కృషిచెయ్యాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఫోర్ కార్యాలయ సిబ్బందితో పాటు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన నగరపంచాయతీ అధ్యక్షులుగా రవ్వా నాని



**నెల్లిమర్ల, నవంబరు 18, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగర పంచాయతీ జనసేన అధ్యక్షులుగా రవ్వానాని ఎన్నికయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే లోకం నాగమాధవి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. నగర పంచాయతీ అధ్యక్షులుగా రవ్వానాని, ఉపాధ్యక్షులుగా ఎంఎం నాయుడు ఎంపికయ్యారు. ఈమేరకు నాని మాట్లాడుతూ నగరపంచాయతీలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని పార్టీ అభి వృద్ధికి పాటు పడతానని చెప్పారు. తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, పార్టీ నాయకులు లోకం ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. నానిని, నాయుడుని పలువురు అభినందించారు.

### అక్రమ మద్యం దారులు 10 మందిపై

## బైండోవర్ కేసులు నమోదు



**గుర్ల, నవంబర్ 19 మేజర్ న్యూస్ :** మండలంలో గల వివిధ గ్రామాల పరిధిలో అనధికార మద్యం విక్రయిస్తూ పట్టుబడిన10 మందిపై 129 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 ప్రకారం,మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆదిలక్ష్మి ఎదుట హాజరు పరిచి, ఒక సంవత్సరం కాలం వరకు బైండోవర్ చేయడమైనదని ఎక్సైజ్ సీఐ ఏం.వెంకట రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన అక్రమ మద్యం అమ్మినవారు పదిమంది పట్టుబడ్డారని వారిపై సంవత్సరం పాటు బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.బైండోవర్ కాలములో సత్ప్రవర్తన నిమిత్తం ఒక్కొక్కరి నుంచి రెండు లక్షల రూపాయలు విలువ గల బాండును పూచీ కత్తుగా ఇవ్వడమైనదని తెలిపారు.ఈ బైండోవర్ కాల పరిధిలో మరలా నేరము చేసినట్లయితే రెండు లక్షల రూపాయలు అపరాద రుసుము క్రింద చెల్లించ వలసి ఉంటుందని అన్నారు. చెల్లించని యెడల చట్ట ప్రకారము జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని తహసీల్దారు సదరు ముద్దాయిలకు కౌన్సిలింగ్ లో తెలియజేశారు.కార్యక్రమంలో నెల్లిమర్ల ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట నవంబర్ 19 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోటలోగల సత్య సాయి మందిరం లో బుధవారం జరిగిన బాబా శతజయంతి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీ కోళ్ల లలిత కుమారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆ మహనీయుని సేవా కార్యక్రమాలకు ఎల్లలు లేవని, ఆయన సమాజానికి సూచించిన మార్గం స్ఫూర్తిదాయక మని తెలిపారు. అనంతరం మహిళలందరు కలిసి ఎమ్మెల్యేకి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పుట్ట శ్రీను మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచ శివలింగాల గ్రంథం పాలకొండ విశిష్టతను తెలియజేస్తుంది

### పాలకొండ పంచ శివలింగ వైభవం పుస్తకం ఆవిష్కరణలో భూసూరు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ సాయి దుర్గ నగర్‌కు చెందిన బాసూరు శివ శంకర ప్రసాద్ రచించిన 'పాలకొండ పంచ శివలింగ వైభవం శివ క్షేత్ర దర్శనం' పుస్తకాన్ని పట్టణ ప్రముఖులు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక శ్రీ జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విశ్రాంత గ్రంథాలయ అధికారి కనపాక చౌదరి నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక ఆవిష్కరణలో పాలకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు గంట సంతోష్ కుమార్, వ్యాపారవేత్త నందాన సుధాకర్, జవహర్ నవోదయ విద్యాలయ విశ్రాంత హిందీ అధ్యాపకులు తుమరాడ జగన్నాథశాస్త్రి పాల్గొని మాట్లాడారు. చౌదరి నాయుడు మాట్లాడుతూ, పాలకొండలో వెలసిన పంచ శివలింగాల గురించిన పూర్తి వివరణ, ఆధ్యాత్మిక అంశాలతో కూడిన ఈ గ్రంథాన్ని ఆవిష్కరించడం శుభ పరిణామమని తెలిపారు. గంట సంతోష్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే ఈ శివలింగ దర్శనం పుస్తకం అందరూ తప్పక చదవాల్సినదని, పాఠకులకు జ్ఞానజ్యోతిని వెలిగించి, సన్మార్గం వైపు నడిపించేలా ఉందని కొనియాడారు. నందన సుధాకర్ సైతం అద్భుత శైవక్షేత్రాల వైభవం గురించి చక్కటి వివరణ అందించారని రచయితను అభినందించారు.

**ప్రామాణికత, భక్తి ప్రదాయకం :** తుమరాడ జగన్నాథ శాస్త్రి మాట్లాడుతూ, పాలకొండలోని శివలింగముల స్థల పురాణము, ఇతిహాసము, చరిత్రలను రచయిత చాలా వివరంగా, భక్తుల మనసులకు హత్తుకునేలా విశ్లేషణ చేశారని తెలిపారు. ఈ గ్రంథం ప్రామాణికంగా, అత్యంత జ్ఞానదాయకంగా, భక్తి ప్రదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. పుస్తక రచయిత బాసూర్ శివ శంకర ప్రసాద్ గారి కృషిని పలువురు ప్రశంసించారు. పాలకొండలోని అన్ని క్షేత్రాలను పుస్తక రూపంలో తీసుకురావాలని ఈ సందర్భంగా వెంకటరమణమూర్తి ఆకాంక్షించారు. నగర పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ కొండదాడి చిట్టి నాన్నలు వారు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మికతతో కూడిన పుస్తకాలు మరిన్ని రాయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు వావిలపల్లి గోవిందరావు, అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు, పక్కి గంగాధర్ రావు, దుంపల రమేష్ బాబు, చిన్ని బాసూరు శ్రీనివాసరావు, బొడ్డేపల్లి వెంకటరమణ, తుంబలి వాసుదేవరావు బెహరా గోవర్ధన్, కోరాడ లక్ష్మణరావు పాత్రికేయులు బి.వి. రమణ, కొండదాడి రమేష్, సూర్య రవణ, రేగుల వలస సురేష్, కె.వి. రమణ, బట్న రవి, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా ఎస్. కోటలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన యువ సమ్మేళనం కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ముఖ్య అతిథిగా హాజరై, యువతతో మమేకమయ్యారు. శ్రీ సత్యసాయి దివ్యామృతం మరియు రాంకీ ఫౌండేషను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులు జిల్లా ఎస్పీకి సాదరంగా స్వాగతం పలికగా, జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలనం చేసి, కార్యక్రమంను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ విద్య, వైద్యం అందించడంతోపాటు ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను సత్యసాయి బాబా చేపట్టి, శ్రీ సత్యసాయిబాబా అందరి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అదే స్ఫూర్తితో ఎస్.కోట ప్రాంతంలో కేన్సర్ ఆసుపత్రి నిర్మాణంను శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులైన స్వామి చేపట్టడం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు సాంకేతికంగా వచ్చే మార్పులను గమనిస్తూ, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగువర్చుకొని, తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు ఎదిగి, మంచి విజయాలను సాధించాలన్నారు. యువత క్రొత్త క్రొత్త రంగాల్లో అడుగుపెట్టి, రాబోయే తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. సైబరు మోసాలకు గురికాకుండా ప్రతీ ఒక్కర్రూ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. చదువుకొనే సమయంలో విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా లక్ష్య సాధన వైపు నడవాలన్నారు. మద్యం, గంజాయి వంటి అలవాట్లకు లోను కావద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని యువతను కోరారు. డిజిటల్ అరెస్టు, సైబరు నేరాలు పట్ల అవగాహన పెంచుకొని, మీ ప్రాంతంలో ఉండే పెద్దలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులు స్వామి, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఈఓ రవి ఈశ్వరప్ప, రామగోపాల్, శ్రీకాంత్, రాజు, పావని, విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట సిఐ వి.ఎన్.మూర్తి, యువత పాల్గొన్నారు.

## గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదు : సిపిఎం నాయకులు



**బొబ్బిలి, నవంబర్ 19: మేజర్ న్యూస్ :** గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. గిరిజనులకు న్యాయం చేయాలని ఆర్డీఓ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రామభద్రపురం మండలం మిర్తివలస పంచాయతీ కాకర్లవలస, పుల్లేరుగుడ్డివలస, జాకరాపువలస, కారేడువలస గ్రామాల గిరిజనులు సాగు చేస్తున్న భూములను గ్రామసభ తీర్మానం లేకుండా ఎంఎస్ఎంఇ పార్కుకు అప్పగించడం అన్యాయమన్నారు. రాలు, రప్పలతో ఉన్న భూములను చదును చేసి 25ఏళ్ల నుంచి జీవనోపాధి పొందితే నేడు గిరిజనుల అనుమతి లేకుండా ఎంఎస్ఎంఇ పార్కుకు కేటాయించడం అన్యాయమన్నారు. భూములను లాక్కోవడంతో గిరిజనులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు పేరుతో గిరిజనులు భూములను లక్కోవడం సరికాదన్నారు. పరిశ్రమలు కోసం గ్రోత్ సెంటర్లో 1150 ఎకరాలు భూమి సేకరించినప్పటికి పూర్తి స్థాయిలో పరిశ్రమలు పెట్టలేదని ఆరోపించారు. పరిశ్రమలు భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం రామభద్రపురం మండల కార్యదర్శి బలస శ్రీను, గిరిజనులు పాల్గొన్నారు.

## పచ్చదనం,పరిశుభ్రత గ్రామాలుగా కృషి చేయాలి : ఎంపీపీ ప్రమీల



**గుర్ల,నవంబర్ 19, మేజర్ న్యూస్ :** పచ్చదనం పరిశుభ్రత గ్రామాలుగా కృషి చేయాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల కోరారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో థీమ్-5 పరిధిలో పరిశుభ్రత, పచ్చదనంపై సర్పంచులు గ్రామ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లా డుతూ పచ్చదనం,పరిశుభ్రతగా గ్రామ పంచాయ తీలుగా సాధించేందుకు సర్పంచులు గ్రామ కార్యదర్శులు కృషి చేయాలన్నారు.

## డిసెంబర్ లో ఏపీఆర్జేసీ
## నాగార్జున సాగర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు




**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఎ పీ ఆర్ జె సి నాగార్జున సాగర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు డిసెంబర్ 13, 14 తేదీల్లో జరుగుతోందని కళాశాల పూర్వ విద్యార్థి, మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ఎండి డాక్టర్ వి మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆసుపత్రి ఆవరణ లో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ఆవరణలో జరిగే 50 వసంతాల వేడుకల్లో పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొనాలని కోరారు. కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఎంతో వైభవంగా జరుగుతాయని, ప్రతీ ఒక్క పూర్వ విద్యార్థి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించి ఎం. శ్రీనివాస్( 9441735674) ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు డా. మురళీ కృష్ణ ప్రసాద్, డి. భాను ప్రసాద్, టి. రంగారావు, డాక్టర్ పూణ్యం ప్రవీణ్, డి. సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం , కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల గోడ పత్రిక విడుదల చేశారు.

## ఘనంగా 'ఇగ్నో'40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### -దేశ వ్యాప్త వేడుకల్లో భాగంగా విశాఖలోనూ సంబరాలు




**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఇందిరా గాంధీ జాతీయ విశ్వవిద్యాలయం (ఇగ్నో) 40వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఇగ్నో ప్రధాన కార్యాలయంతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ సంస్థ ప్రాంతీయ కార్యాలయాల్లోనూ ఘనంగా నిర్వహించారు. న్యూఢల్లీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆ సంస్థ అధ్యక్షులు, సీఈవో, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (కెనడా) ప్రొఫెసర్ పీటర్ స్కాట్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఇగ్నో కులపతి ఆచార్య ఉమా కంజిలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా దూరదర్శన్, జ్ఞాన్ దర్శన్, జ్ఞాన్ వాణితో పాటు ఇతర ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశాయి. విశాఖ ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు ఆధ్వర్యంలోనూ పలు కార్యక్రమాలు జరిగాయి. మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్తరువుకు పూలమాలతో అలంకరించి, ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగాత దేశంలో దూరవిద్యకు మార్గదర్శనం చేస్తూ, సామాన్యులకు ఉన్నత విద్యను చేరువ చేయడంతో పాటు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా లక్షలాది మంది విద్యార్థులకు తక్కువ ఫీజులతోనే ఉన్నత విద్యను అందించడంలో ఇగ్నో పాత్ర గణనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఇగ్నో అదనపు సంచాలకులు డాక్టర్ ఇ. కృష్ణారావు, ఇగ్నో ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు పైన ప్రవహిస్తున్న మురుగునీరు...



**ఆనందపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీ పరిధిలో కోన వారి వీధిలో సిసి రోడ్డుపైనే మురుగునీరు దుర్గంధంతో వాహనదారులకు దర్శనమిస్తుంది. కొంతమంది డ్రైనేజీ కాలు పైనే నిర్మాణాలు చేపట్టడం వాడుకున్నటువంటి మురుగు నీరు రోడ్డుపైనే కాలువలే ప్రవహిస్తుంది. రోడ్డును కప్పి వేయడం వల్ల వాహనదారులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. అలాగే డ్రైనేజీ కాలువను శుభ్రం చేయకపోవడం వలన, వ్యర్థాలతో మురుగు నీరంతా కాలువలోనే చెత్తాచెదారంతో పేరుకుపోయి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతుంది. మురుగునీరు ముందుకు పోవాలంటే కాలువ పరిశుభ్రం చేయాలి అలా చేయడానికి వీలు లేకుండా కాలువు పైనే ఆక్రమ నిర్మాణాలు చేపట్టడం వలన మురుగునీరు వెళ్లడానికి వెసులుబాటు లేకుండా పోయింది.రోడ్డుపైనే తీసివేసిన మట్టిపోగు పైన మొక్కలతో దర్శనమిస్తుంది దీర్ఘకాలంగా ఉన్నా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే డ్రైనేజీలో ఉన్న చెత్త చెదారం పేరుకుపోవడం వలన తీవ్రమైన కంపుతో కుళ్లిపోయిన వ్యర్థాలు వలన దుర్గంధం వెదజల్లుతుందని మురుగునీరు పోవడానికి ఆస్కారం లేకుండా కాలువు పైనే ఇంటి నిర్మాణాలు మురుగునీరు రోడ్డుపైనే ప్రవహించడం వలన తరుచు స్థానికులు ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. చాలా రోజుల నుంచి ఈ సమస్య ఉన్నప్పటికీ పరిష్కారం కాలేదని ప్రజలు వాపోతున్నారు సంబంధిత పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని మురుగునీరు పోవడానికి వీలుగా కాలు పైనే ఉన్న ఆక్రమణలను తొలగించి మురుగునీరు రోడ్డుపైనే ప్రవహించకుండా మార్గం ఏర్పాటు చేయాలని ప్రజలు వాపోతున్నారు.

# కిడ్నీ రాకెట్ బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి



**ఆనందపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** కిడ్నీ రాకెట్ సంబంధించిన బాధితులకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అందేలా చూడాలని కలెక్టర్ కి వైకాపా భీమిలి సమన్వయకర్త మజ్జి చిన్న శ్రీను బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం గ్రామ కాపురస్తులు సాడి యమున అనే మహిళ ఇటీవల కిడ్నీ రాకెట్ ముఠా వల్ల మృతి చెందిన విషయం తెలిసిందే.ఆమెకు 9 సంవత్సరాల వయసు గల ఒక కుమారుడు ఉన్నారు.. పైగా ఈ అబ్బాయి తండ్రి కూడా గతంలో చనిపోయారు. ఎవరూ లేని అనాథగా మిగిలిన ఈ కుమారుడికి జరిగిన అన్యాయంపై విచారణ జరిపి, విద్యను కొనసాగించుకొనుటకు మరియు సంరక్షణ చేసుకొనుటకు తగిన న్యాయం జరిగే విధంగా చూడాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ ,వైఎస్ఆర్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు,భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వినతి పత్రం అందించడం జరిగింది. అనంతపురం మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం ఆధ్వర్యంలో నాయకులు బండపాలెం బొడ్డపాలెం బాధితులు చిన్న శ్రీను తో కలిసి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ఆనందపురం మండల అధ్యక్షులు బంక సత్యం , వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు , మాజీ సర్పంచ్ వెంకట రమణ , పడాల రాము, సాడి అప్పారావు రెడ్డి పాల్గొన్నారు.

# భీమిలిలో అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ భీమిలి జోన్ 3వ వార్డు గాడు వీధిలో అభివృద్ధి పరిచిన స్మశాన వాటికను, గొల్లల పాలెం కేజీబీవీ స్కూల్ రోడ్డును జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, రెండవ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని లక్ష్మి కుమారి లతో కలసి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా అభివృద్ధి పరిచిన స్మశాన వాటికలో నూతనంగా పూర్తిచేసిన కాంపౌండ్ వాల్, బర్నింగ్ ప్లాట్ఫామ్స్, 195 మీటర్స్ సిసి రోడ్డు పరిశీలించారు. అభివృద్ధి పరిచిన స్మశాన వాటికలో విద్యుత్ దీపాలను, వెయిటింగ్ హాలు, అస్తికలు భద్రపరచుకొను లాక్ రూము, కేర్ టేకరు, ఒక వాచ్ మెన్ ను ,ఏర్పాటు చేయాలని 2 వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని లక్ష్మి కుమారి, మూడవ వార్డు తెలుగుదేశం నాయకులు గంట నూకరాజు కమిషనర్ ను కోరారు. కమిషనర్ స్పందిస్తూ స్మశాన వాటికలో మరణాల నమోదు ప్రక్రియకు , డెత్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిపేందుకు సంబంధిత వార్డు శానిటరీ కార్యదర్శి కి బాధ్యతలను అప్పజెప్పాలని, ఒక వాచ్మెన్ ను ఏర్పాటు చేసి సెక్యూరిటీ రూమును నిర్మించాలని, అలాగే స్వర్ణాంధ్ర స్వచంద్రా కార్యక్రమంలో భాగంగా స్మశాన వాటికలో మొక్కలను నాటి పచ్చదనాన్ని అభివృద్ధి పరచాలని అందుకు భీమిలిలో గల ఎన్జీవోలను భాగస్వామ్యం చేయాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం 3 వ వార్డు లో గొల్లల పాలెం నుండి కేజీబీవీ స్కూల్ వరకు ఒక కిలోమీటర్ మేర నూతనంగా నిర్మించిన తారు రోడ్డును పరిశీలించి, రోడ్డు ప్రారంభంలో ప్రధాన రోడ్డుకు ఆనుకొని వాహనాలు రాకపోకలకు వీలుగా ఫ్రీ లెఫ్ట్ మార్గాన్ని కూడా విశాలపరిచి అభివృద్ధి పరచాలని , ఆ రోడ్డులో విద్యుత్తు లైటులను ఏర్పాటు చేయాలని కార్యనిర్వాహక ఇంజనీరు ఎస్.వెంకట వాసు కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయుడు,వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం..

### - విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈఓ కె. శోభారాణి



**విశాఖ సిటీ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** పాత నగరం బురుజుపేటలో కొలువై ఉన్న శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ సన్నిధిలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ పాడ్యమి అనగా నవంబర్ 21 నుంచి బహుళ అమావాస్య డిసెంబర్ 19వ తేదీ వరకు మార్గశిర మాసోత్సవాలను సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించున్నామని ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ సకల ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను బుధవారం అన్న ప్రసాద భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వెల్లడించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సూచనల మేరకు పలు సంస్కరణలు కూడా చేశామని, భక్తులకు అనువైన విధంగా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. దర్శనాలకు సంబంధించిన సమాచారం, ఇతర వివరాలు ప్రజలకు తెలిసేలా లైవ్ లింకు ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయ ప్రసాద కౌంటర్ సమీపంలోని సంపును మార్చామని, ఆర్చ్ గేట్ ను కొంచెం ముందుకు జరిపామని, ఆశీర్వచనం మండపం విషయంలో కూడా మార్పులు చేశామని వివరించారు. ఆలయ సమీపంలో సీసీ రోడ్లు వేయించామని, గోతులు పూడ్చామని, డ్రెయిన్లను శుభ్రం చేయించామని తెలిపారు. సాధారణ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశామని, వీఐపీల లైన్ సాధారణ భక్తుల లైన్లో కలవకుండా వెనుక నుంచి మరొక లైన్ వేస్తున్నామని స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయని, వైదిక పూజా క్రతువుల అనంతరం (శుక్రవారం) 21వ తేదీ ఉదయం 8.40 గంటలకు మార్గశిర మాసోత్సవాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమవుతాయని తెలిపారు. రాజకీయ, అధికార ప్రముఖులు భాగస్వామ్యం కానున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 7వ తేదీ ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుంచి వేదసభ, అర్చక సదస్సు జరుగుతాయన్నారు. డిసెంబర్ 13వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రథయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. డిసెంబర్ 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నదానం అదేరోజు సాయంత్రం 4 గంటలకు సహస్ర ఘటాభిషేకం తదితర వైదిక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. చలువ పందిళ్లు వేయడంతో పాటు, భక్తులకు మంచి నీటి సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. భక్తులు దేవస్థానం సిబ్బంది, వాలంటీర్లకు సహకరించి అమ్మవారిని ప్రశాంత వాతావరణంలో దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, దేవస్థానం ఈఈ వెంకట రమణ, ఏఈవో రాజేంద్రకుమార్, ఆలయ కమిటీ సభ్యులు, వైదిక కమిటీ సభ్యులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పెట్రోల్ బంక్ కు తాళం వేసిన అధికారులు

**మెలియాపుట్టి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో చేపర ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో నడిమింటి.ఉమాపతి అనే రైతు బుధవారం 40 లీటర్లు డీజిల్ కొట్టమంటే అది 36 లీటర్లు సుమారుగా వచ్చిందని ఆవేదన వ్యక్తపరిచాడు.వెంటనే బంకు యజమానికి ఈ విషయమై అడగ్గా ఆయన మేం సరిగ్గానే కొలిచామని నీవు సరిగ్గా చూసుకో లేదా నీదిక్కునోడుతో చెప్పుకో అని ఆయనకు ఇచ్చిన బిల్లును చింపి వేశాడని రైతు చెప్తున్నాడు.గత నెల రోజులుగా నేను ఈ బంకులోనే డీజిల్ తీసుకు వెళు తున్నానని ఇలా ఎన్ని లీటర్లు మోసపోయాను అని ఆవేదన చెందాడు.ఈ విషయమై స్థానిక పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో తాసిల్దార్ బి పాపారావు ఎస్సై రమేష్ బాబు పెట్రోల్ బంకు వద్దకు చేరుకుని విషయాన్ని పరిశీలించారు.వెంటనే వారు తూనికలు శాఖ అధికారులుకు, ఇండియన్ ఆయిల్ అధికారులకు తెలియజేశారు.వారు వచ్చి అన్ని విషయాలను పరిశీలించి రైతుకి ఇచ్చిన డీజిల్ కొలిచారు. అలాగే పెట్రోల్ డీజిల్ ధరలను పరిశీలించి దీనికి సంబంధించిన టెక్నికల్ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే అధికారులు తూతూ మంత్రముగా పరిశీలనలు చేసి నివేదికలు తయారు చేశారని పలువురు




ఆరోపించారు.అనంతరం ఈ నివేదికను స్థానిక తాసిల్దార్ ద్వారా ఆర్డిఓ, డిఎస్ఓ, జే.సీ పంపిస్తామని అధికారులు తెలుపుతూ బంకుకు తాళం వేశారు.ఎటువంటి క్రయవిక్రయాలు జరపరాదని బంకు యజమానికి సూచించారు.ముఖ్యంగా స్థానికులు ఈ బంకును వెంటనే సీజ్ చేయాలని ఇలా ఎంతమంది లబ్ధిదారులు మోసపోతారని బంకు వద్ద ఉదయం నుండి రాత్రి వరకు ఆందోళన చేపట్టారు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ ఎస్ఓ రాజ్, జిల్లా తూనికల అధికారిని చిన్నమ్మి, డిటి .రాము,సివిల్ సప్లై డిటి కుమారి, ఆర్ఐ ఆశ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల దత్తత ప్రక్రియ పై అవగాహన సదస్సు



**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాలు బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బుధవారం నరసన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయపు సమావేశ మందిరంలో ఏవో. ఎం. విజయానంద్కర్ పరిధిలో గల పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు నరసన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆధ్వర్యంలో అనాథ పిల్లల దత్తత ప్రక్రియ గురించి మిషన్ వాత్సల్య – జిల్లా బాలల రక్షణ విభాగం శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల రక్షణ విభాగం యొక్క బాలల రక్షణ విభాగం ప్రతినిధి హై జనార్ధన, ఏ గీత మాట్లాడుతూ ఎవరైనా అవాంచిత గర్భం దాల్చి పిల్లలను వద్దనుకుంటే బయటగాని, చెత్త కుప్పల్లో గాని లేదా మురికి కాలువ లలో పడవేయకుండా అటువంటి పిల్లల సంరక్షణ గురించి ఏర్పాటు చేసిన ఊయలలో వేయమని లేదా బాలల సంక్షేమ సమితి ద్వారా శిశు గృహ/జిల్లా బాలల రక్షణ విభాగంకు అప్పగించాలని తెలిపారు. అలాగే పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలనుకునే తల్లిదండ్రులు మిషన్ వాత్సల్య వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని, దత్తత పొందవచ్చునని అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు నివారణ, బాలలు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సమాజంలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, పిల్లల హక్కులను కాపాడాలని అందుకు ప్రతీ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు అయినా గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీలు బాల్యవివాహా నిషేధ కమిటీలు సమర్థవంతంగా పనిచేసి బాలల హక్కులు భంగం కలగకుండా గ్రామాలను బాలల స్నేహపూర్వ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. అలాగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నరసన్నపేట లో వద్దనుకొని వదిలేసే పిల్లల కొరకు ఏర్పాటు చేసిన ఊయలను స్థానిక వైద్య సిబ్బంది తో కలిసి బాలల రక్షణ ప్రతినిలు,ఏ.గీత, ఐ. జనార్ధన నరసన్నపేట . సీడీపీఓ, సూపవైజర్స్ పరిశీలించడం జరిగింది. ఎవరైనా పిల్లలను వద్దనుకుంటే బయట పడవేయకుండా ఊయలలో వేయాలని చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ గూర్చి గర్భిణీలు, బాలింతలకు, తల్లిదండ్రులు మరియు వైద్య సిబ్బందికు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తైక్వాండో క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణ



**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** పంజాబ్‌లో నిర్వహిస్తున్న జాతీయ తైక్వాండో నేషనల్ క్యాడెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతిభావంతులైన ప్లేయర్లు ఎంపికయ్యారు. రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ లోహిత్, రోహిత్, జోషిత తదితర క్రీడాకారులు ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు వెళ్తున్నారు. ప్లేయర్స్‌తో పాటు కోచ్ గౌతం, హరి, తైక్వాండో శ్రీను సహా శిక్షణ బృందం కూడా ఈ జాతీయ పోటీల్లో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా, పోటీలకు వెళ్తున్న మొత్తం ప్లేయర్స్‌కు అవసరమైన టీ–షర్ట్స్‌ను శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన పొట్నూరు గిరీష్, తన మిత్రులు భవానీ, హర్ష, నీహాల్ ఉచితంగా అందించడం విశేషం. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాకారులకు దుస్తులు అందించినట్లు తెలియజేశారు.

## పార్టీ అధ్యక్షులు జగన్ తో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన



**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు , పార్లమెంట్ పరిశీలకులు కుంబా రవిబాబు , జిల్లా పరిషత్ చైర్మన్ పీరియా విజయమ్మ , ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్, పీరియా సాయిరాజు కలిశారు .ఇచ్చాపురం ఆమదాలవలస నియోజకవర్గ పార్టీ పరిస్థితులను ,కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా రాజకీయాలపై జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తో చర్చించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు మద్దతు ధర



**ఆమదాలవలస, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** దళారుల వ్యవస్థ నిర్మూలన కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కృష్ణాపురం పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మ మాధవి అన్నారు. ఆమదాలవలస మండలం సైలాడ రైతు సేవా కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు తగిన మద్దతు ధర కల్పించేందుకు ఈ కొనుగోలు కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ధాన్యానికి తగిన మద్దతు ధర కల్పించిందని, ధాన్యం అమ్మకం చేసిన వెంటనే రైతు బ్యాంక్ అకౌంట్కు నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్, చిట్టి వలస సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణరావు, కొర్లకోట ఎంపీటీసీ అన్యపు భాస్కరరావు, జిల్లా ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు తోట రాము, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

**ఆమదాలవలస, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ నిధులు బుధవారం విడుదల చేయడం జరిగిందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కోనపియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలో భాగంగా ప్రభుత్వం ఈ నిధులను



విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించి 61 రైతు సేవ కేంద్రాల ద్వారా 33052 మంది రైతులకు 2194.92 లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. రైతుల బ్యాంకుల ఖాతాల్లో ఈ నగదును జమ చేసినట్లు తెలియజేశారు.

## జీఎస్టీపై అవగాహన కలిగి ఉండాలి



**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి జీఎస్టీపై అవగాహన అవసరమని పద్మావతి డిగ్రీ కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వ్యాపారులు, రైతులు, దుకాణాల వద్దకు వెళ్లి జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా నాణ్యమైన వస్తువులను కొత్త జీఎస్టీ తగ్గింపు ధరల్లో కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ కే రాము, అధ్యాపకులు రమణ మూర్తి, కే రవి కుమార్ పాల్గొన్నారు.

# నేడు భారీ సెట్టింగ్లతో చోడుమంపక అమ్మవారి ఆలయం వద్ద భారీ అంబలం పూజ జరుగును

**- ఈ యొక్క పూజకి అందరూ ఆహ్వానితులే పూజ దాతలు బద్ది శివ అమలకంట స్వామి**

**- ముఖ్యఅతిథిగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వామి**

**అచ్చుతాపురం, నవంబర్ 19, మేజర్న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ చోడమాంబిక అమ్మవారి ఆలయం వద్ద నేడు గురువారం సాయంత్రం 6 గంటల నుంచి భారీ సెట్టింగ్లతో అమర్చిన అయ్యప్ప స్వామి ఆలయం ప్రజలను ఆనందపు చేస్తుంది అంబలం పూజ చోడ పిల్లి పీఠానికి చెందిన అమలకంట స్వామి బద్ది శివ నిర్వహిస్తున్నారు ఈ యొక్క పూజకి గురు స్వాములుగా దుప్పుతురు గ్రామానికి చెందిన బాబు స్వామి చోడపల్లి గ్రామానికి చెందిన లావేటి లీలా మోహన్ రావు పట్నాల భీమేశ్వరరావు కాకి అవుతారాం గెద్దాడ నూకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు సిద్ధమయ్యారు అని పూజ ధాత స్వామి తెలిపారు అయ్యప్ప స్వాములు భవానీలు శివ స్వాములు మాలధారణం చేసిన వారందరూ హాజరై విజయవంతం చేస్తారనినేడు భారీ సెట్టింగ్లతో శ్రీశ్రీశ్రీ చోడుమంపక అమ్మవారి ఆలయం వద్ద భారీ అమలం పూజ జరుగును ఈ యొక్క పూజకి అందరూ ఆహ్వానితులే పూజ దాతలు బద్ది శివ అమలకంట స్వామి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అచ్చుతాపురం నవంబర్ 20 మేజర్ న్యూస్.. మండలంలో తాడేపల్లి గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ తోడమాంబిక అమ్మవారి ఆలయం వద్ద నేడు గురువారం సాయంత్రం 6 గంటల నుంచి భారీ సెట్టింగ్లతో అమర్చిన అయ్యప్ప స్వామి ఆలయం ప్రజలను ఆనందపు చేస్తుంది అంబలం భోజనం పాడు పిల్లి పీఠానికి చెందిన అమలకంట స్వామి బంతి శివ నిర్వహిస్తున్నారు ఈ యొక్క పూజకి గురు స్వాములుగా దుప్పుతురు గ్రామానికి చెందిన బాబు స్వామి తాడుపల్లి గ్రామానికి చెందిన లావెట్ లీలా మోహన్ రావు పద్నాలుగు భీమేశ్వరరావు కాక అవుతారు గెద్దాడ నూకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు సిద్ధమయ్యారు అని భోజధాత స్వామి తెలిపారు అయ్యప్ప స్వాములు భవానీలు శివ స్వాములు మాలధారణం చేసిన వారందరూ హాజరై విజయవంతం చేస్తారని కోరుచున్నారు.




# సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదానికై ముఠా కార్మికుల విరాళం



**అచ్చుతాపురం, నవంబర్ 19, మేజర్న్యూస్:** అచ్యుతాపురం ఎస్ ఈ జెడ్ లోని దెబ్బపాలెం ముఠా కళాసి జట్టు సిఐటియు 18 భారత మహాసభలు జయప్రదానికై పదివేల రూపాయలు విరాళాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, కార్యదర్శి రొంగలి రాముకు అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అఖిలభారత మహాసభలకు ముఠా కార్మికులు ఉదారంగా విరాళం అందించిన వారికి నాయకులు అభినందనలు తెలియజేశారు. కార్మిక హక్కులకై , అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు అండ కార్మిక వర్గానికి ఎల్లప్పుడూ ఉంటుందని కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఠా కార్మికుల యొక్క సమగ్ర చట్టానికి ఇతర సౌకర్యాలకై కృషి చేస్తున్న సిఐటియు మరింత పురవ వృద్ధి కావాలని కార్మికుల ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దిబ్బపాలెం జట్టు నాయకులు ఆర్ సత్తిబాబు నానాజీ అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం

**- ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సహాయంగా రెండవ విడతలో అన్నదాత సుఖీభవ పథకంలి**



**అచ్చుతాపురం, నవంబర్ 19, మేజర్న్యూస్:** (అచ్యుతాపురం మండలం)నవంబర్ 19: రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ - పి.యం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని మధ్యాహ్నం ఎర్రవరం గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధికారులు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ చే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండవ విడతగా 5000/- రూపాయలు కలిపి మొత్తం 7000/- రూపాయలు జిల్లాలో 2,42,480 మంది రైతుల ఖాతాలో రూ 158.4 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవసాయ యాంత్రికరణ లో భాగంగా 2025-26 సంవత్సరం గాను 50% రాయితీపై వివిధ రకాల వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు రైతులకు రాయితీతో పారదర్శకంగ అందజేసేమన్నారు. యలమంచిలి నియోజకవర్గంలోని 33,760 లబ్ధిదారులకు రూ. 21.9 కోట్లులి.జిల్లాలో మొత్తం 2,42,480 లబ్ధిదారులకు రూ. 158.4 కోట్లు 2వ విడత అన్నదాత సుఖీభవ, 21వ విడత కిసాన్ నిధులు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు కూటమి నాయకులు తదిర్లు పాల్గొన్నారు.

# రేపు (శుక్రవారం) విద్యుత్ సరఫరా నిలుపుదల

**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్న్యూస్:** నరసన్నపేట మండల విద్యుత్ వినియోగ దారులకు ముఖ్య విజ్ఞప్తి తేది 21-11-2025 నాడు (శుక్రవారం) 33కేవీ చల్లవాణిపేట ఫీడర్ పై మరమ్మత్తులు నిమిత్తం మరియు 11కేవీ లిఫ్ట్ ఇరిగేషన్ ఫీడర్ పై ఏబీ స్విచ్ ఏర్పాటు నిమిత్తం 11కేవీ టౌన్ -4 ఫీడర్ పై వున్న గ్రామాలకు ఉదయం గం. 09:00 ని. నుండి మధ్యాహ్నం గం.02:00 ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున తామరపల్లి, జమ్ము గ్రామం, జమ్ము జంక్షన్, జిల్లేడు మాకివలస, జడురు, %హ్%. క్లారేట్ స్కూల్ ప్రాంతం తదితర గ్రామాల్లో విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించగలరని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఈ.నరసింహ కుమార్ తెలియజేశారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని నరసన్నపేట ఏఈ బి రామ్ చరణ్ గుప్తా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమానికి వామపక్ష మహిళా సంఘాల మద్దతు

**- ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆలిండియా నాయకులు అక్కినేని వనజ**



**నక్కపల్లి, నవంబర్ 19, మేజర్న్యూస్:** నక్కపల్లి మత్స్యకారులు చేస్తున్న న్యాయ పోరాటానికి ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆలిండియా నాయకులు వనజ మద్దతు తెలిపారు.బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమానికి మహిళా సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి, అత్తిలి వనజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని , ఏఐ డీ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీదేవి మాట్లాడుతూ మత్స్యకారులు చేస్తున్నపోరాటానికి మహిళా సంఘాలు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాయని రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి అండదంటగా ఉంటుందని అన్నారు. మత్స్యకారుల పట్ల అన్యాయమైన కేసులు పెడితే మహిళా సంఘాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోలనా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు అత్తిలి విమల , అనకాపల్లి జిల్లా కార్యదర్శి పరమేశ్వరి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు సుబ్బలక్ష్మి ఏఐ డీడబ్ల్యూఏ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యవతి, రమణి, అనకాపల్లి జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, అధ్యక్షులు మణికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండకర్ల గ్రామంలో తుఫాను బాధితులకు నష్టపరిహారం ఇప్పించలేని కూటమి నాయకులు

**- తక్షణమే నష్టపరిహారం ఇప్పించాలి ప్రజా సంఘాలు నాయకులు**



**అచ్చుతాపురం, నంబంబర్ 19, మేజర్న్యూస్:** తుఫాన్ కారణంగా కొండకర్ల గ్రామానికి చెందిన దొడ్డపూడి వరహాలమ్మ తాటికమ్మల మిద్దిల్లు కూలిపోవడం జరిగింది అధికారులు వచ్చి రాసుకొని వెళ్లారు ఇప్పటికే నష్టపరహారం ఇవ్వలేదు అధికారులు స్పందించి తక్షణమే ఇవ్వాలని ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు నిర్వాసితుల సంఘం నాయకులు బుద్ధ రంగారావు సిఐటియు మండల కన్వీనర్ సిఐటియు మండల కన్వీనర్ కూంద్రపు సోము నాయుడు.

# గుడివాడ ను సత్కరించిన "వీసం"

**నక్కపల్లి, నవంబర్ 19, మేజర్న్యూస్:** వైకాపా నాయకుడు మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ ను వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ,మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు సత్కరించారు.బుధవారం సాయంత్రం పాయకరావుపేట వెల్లుతున్న మాజీ మంత్రి గుడివాడ నక్కపల్లి వైకాపా కార్యాలయం వద్ద ఆగి కార్యకర్తలుతో ముచ్చటించారు. ఈ కార్యక్రమము లో వైకాపా నాయకులు వీసం రాజు,శ్రీను,అల్లడ కొండ,ఎమ్.సూరిబాబు తదితరులు పోల్గొన్నారు.



# ఒప్పో ఇండియా సరికొత్త ఫైండ్ ఎక్స్9 సిరీస్తో ప్రీమియం స్మార్ట్ఫోన్

**- రూ.74999 ప్రారంభ ధరకు ఆల్-రౌండర్ ఫ్లాగ్షిప్**

**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్న్యూస్:** ఒప్పో ఇండియా నేడు భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫైండ్ ఎక్స్9 సిరీస్ను ప్రారంభించింది, భారతదేశంలో ప్రీమియం స్మార్ట్ఫోన్ విభాగంలో దాని బలమైన ఆశయాలను పునరుద్ఘాటించింది. ఫైండ్ ఎక్స్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఫైండ్ ఎక్స్9, ఫైండ్ ఎక్స్9 ప్రో లతో కూడిన కొత్త సిరీస్, ఫ్లాగ్షిప్ స్మార్ట్ఫోన్లు ఏమి అందించగలవో దానికి కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. కొత్త సిరీస్ అసాధారణమైన ఆల్-రౌండ్ అనుభవాన్ని అందిస్తుంది, హాసెల్బ్లాడ్ సహ-ఇంజనీరింగ్ కొత్త-తరం కెమెరా వ్యవస్థ, విప్లవాత్మక బ్యాటరీ జీవితం, శక్తివంతమైన పనితీరు మరియు మృదువైన, స్మార్ట్ కలర్ఓఎస్ 16 ను అందిస్తుంది. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) వరల్డ్వైడ్ క్వార్టర్లీ మొబైల్ ఫోన్ ట్రాకర్ ప్రకారం, భారతదేశంలో ఒప్పో బలమైన మార్కెట్ పనితీరును కనబరిచింది, ఇక్కడ బ్రాండ్ 13.9 శాతం మార్కెట్ వాటాతో రెండవ స్థానానికి ఎగబాకింది .ఫైండ్ ఎక్స్9 ప్రో 16జీబీ ం 512జీబీ వేరియంట్లలో 109999 రూపాయలకు వస్తుంది, అయితే ఫైండ్ ఎక్స్9 12జీబీ ం 256జీబీ, 16జీబీ ం 512జీబీ వేరియంట్లలో వరుసగా 74999 రూపాయలకు, 84999 రూపాయలకు లభిస్తుంది. రెండు వేరియంట్లు నవంబర్ 21 నుండి అమ్మకానికి అందుబాటులో ఉంటాయి.

# ఎర్రజెండాలకే ప్రపంచంలో ఆదరణ పెరిగింది..

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్**



**శ్రీకాకుళం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఎర్రజెండాలకే ప్రపంచంలో ఆదరణ పెరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగ ప్రభాకర్ అన్నారు. ఈరోజు శ్రీకాకుళం లో జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీలంకలో ఈ మధ్యన జరిగిన ఎన్నికలలో వామపక్ష పార్టీ అభ్యర్థి గెలుపొందారని, అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జరిగిన మేయర్ ఎన్నికల్లో మంబాని అత్యధిక మెజారిటీతో గెలిచారని ఆయనను ఓడించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదని అన్నారు. అదేవిధంగా నేపాల్ లో కమ్యూనిస్టు పార్టీలు అన్ని ఏకమై ఒకే పార్టీగా ఏర్పడి భవిష్యత్తులో నేపాల్ ప్రజలకు ఒకే ఎర్రజెండాని ఎన్నికలలో చూపించబోతున్నారని ఇది శుభ పరిణామం అని అన్నారు. అలాగే దేశం మొత్తం మీద పేదరికం లేని రాష్ట్రంగా వామపక్షాల అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఈ దేశంలో ఉన్న వామపక్ష పార్టీలకు, అభిమానులకు, ప్రజాతంత్ర శక్తులకు గర్వకారణం అని దేగ ప్రభాకర్ అన్నారు. ప్రధాన మోడీ రైతాంగాన మోసం చేస్తున్నాడని, ఎన్నికలలో రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయడం ద్వారా రైతులకు కనీసం మద్దతు ధర ఇస్తానని చెప్పి మొహం చాటేసారని అన్నారు. 14 నెలలు ఢిల్లీలో రైతుల మీద ప్రయోగించిన నల్ల చట్టాలను రద్దు చేయమని రైతులు కుటుంబాలతో సహా ఆందోళన చేస్తే 750 మంది రైతులు చనిపోయారని, రైతుల మీద పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని , చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇస్తానని లిఖితపూర్వకమైన హామీ ఇచ్చి ఈ దేశ రైతాంగాన్ని మోసం చేశారని దేగ ప్రభాకర్ అన్నారు. బీహార్ ఎన్నికలలో మహా ఘడ్ బంధన్ ఓటమి దేశ ప్రజలను నిరాశపరిచిందని, ఎన్డీఏ కూటమి మోసంతో గెలిచారనే విషయం ప్రజలంతా భావిస్తున్నారని అన్నారు. అటవీ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను కాల్చి చంపుతున్నారని దీనిని భారత కమ్యూనిస్టు పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిన్న జరిగిన హిడ్మా అతని భార్య రాజక్క తదితరులు కాల్చి చంపిన దానిమీద తక్షణమే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి న్యాయ విచారణ జరిపించి వాళ్లకు న్యాయం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం పరిపాలన ధ్వని ఎక్కువ పని తక్కువలా ఉందని, ప్రశ్నిస్తానని ప్రగల్భాల పలికిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యుత్ బారాలు ప్రజలపై మోపినా మాట్లాడటం లేదని, వైసీపీ పాలనలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమని చెప్పి ఇప్పుడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ప్రజలపై అదనపు భారాలు మోపుతుంటే ప్రశ్నించే గొంతుకులు మూగబోయాయన్నారు. శ్రీకాకుళం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్పోర్ట్, సరుబుజ్జిలి బూర్జ మండలాల ప్రాంతంలో ధర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తుందని , స్థానిక ప్రజలకు తెలియజేయకుండా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇలాంటి దుర్మార్గ చర్యలు చేయడం ప్రభుత్వానికి తగదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యుగంధర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ వెంకట రావు, సిహెచ్ సుందరలాల్, కే శ్రీనివాస్, పి ఆరేలమ్మ, బి సంతోష్ పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పాటల పోటీలు

**డుంబ్రిగుడ, నవంబర్ 19, మేజర్ న్యూస్:** బాలల దినోత్సవాలను పురస్కరించుకుని స్థానిక శాఖ గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. గ్రంథాలయ అధికారిణి శెట్టి, సునీత ఆధ్వర్యాన బుధవారం పాటల పోటీలను నిర్వహించారు. బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల ఆధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థినికులు దేశభక్తి పాటలను పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అధ్యాపకులు కమలాకర్, దివాకర్, ఉపాధ్యాయిని సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంఆర్ పై అవగాహన



**సంతబొమ్మాలి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా వార్షిక ప్రచారంలో భాగంగా యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (AMR) పై మండలం సీతానగరం గ్రామంలో ఆక్వా రైతులకు అవగాహన విశాఖపట్నం చెందిన ఎంపెడ అసిస్టెంట్ డైరెక్టర్ శిబాసిస్ మహంతి బుధవారం కల్పించారు.ప్రతి సంవత్సరం నవంబర్ 18 నుండి 24 వరకు ప్రపంచవ్యాప్తంగా AMR వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, దాని వ్యాప్తిని అరికట్టేందుకు ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.ఈ నేపథ్యంలో, MPEDA ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ సెంటర్ ఫర్ సస్టెయినబుల్ అక్వాకల్చర్ (NaCSA) తీర రాష్ట్రాల్లోని AMR ప్రాధాన్యం, మంచి ఆక్వాకల్చర్ నిర్వహణ పద్ధతుల అమలుపై అవగాహన కల్పించేందుకు భారీ స్థాయిలో ప్రచారాలు అన్నారు. ఆక్వా సాగులో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే సంప్రదించాలని అన్నారు. 103 మంది ఆక్వా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో NaCSA,SCO ఎస్. బాలాజీ, జిల్లా మత్స్య శాఖ అధికారి వై. సత్యనారాయణ, KVK సీనియర్ శాస్త్రవేత్త డా. బాలకృష్ణ, స్థానిక సర్పంచ్ పీ. బృందావతి రవికుమార్ రెడ్డి, వాడరేవు చిరంజీవి, నగిరి ఖగేశ్వర రావు, ఫీల్డ్ మేనేజర్ ఎం. విజయ్ కుమార్, ఎంపీటీసీ బి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ రాక

**అరకులోయ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** అరకులోయకు ఈ నెల 21వ తేదీ శుక్రవారం విశాఖపట్నం మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు విచ్చేస్తున్నారు.ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేసేందుకు ఆయన ఏజెన్సీలో పర్యటించనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. "సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్" పేరిట ప్రచారం నిర్వహించేందుకు ఇక్కడ కసరత్తు జరుగుతుంది. పార్లమెంట్ సభ్యులు, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, మై భారత్ సంస్థల ఆధ్వర్యంలో ప్రచారం చేసేందుకుఏర్పాట్లు చేస్తున్నారు.ప్రతి జిల్లాలో 2025వ సంవత్సరంలో ఉక్కుమనిషి చారిత్రాత్మక 150 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతోపాటు భారతదేశానికి ఆ మహానుభావుడు చేసిన సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాలని విశాఖపట్నం మై భారత్ నిర్ణయించినట్టు బోగట్టా.ఇందులో భాగంగా ఈనెల 21వ తేదీన అరకు లోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసినట్టు మై భారత్ ప్రకటించింది.

## సామాజిక స్పృహతోనే బంగారు భవిష్యత్తు




**డుంబ్రిగుడ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** సామాజిక స్పృహ కలిగి నడుచుకుంటే బంగారు భవిష్యత్తుకు పునాదులు ఏర్పరచుకోవడానికి దోహదపడుతుందని అరకు సీఐ హిమగిరి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల్లో అప్రమత్తతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అన్నదమ్ములు, బందువులను ప్రోత్సహిద్దామన్నారు. కళాశాల స్థాయిలో సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి తల్లిదండ్రులను చైతన్య పరచాలని ఆయన కోరారు ఎస్సై పాపినాయుడు ప్రిన్సిపల్ వెంకటస్వామి నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూహక్కు కల్పించేందుకు స్వామిత్వా



**కోటబొమ్మాలి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామంలోనూ అందరికీ భూహక్కు కల్పించేందుకే స్వామిత్వ ఉపయోగపడుతుందని స్థానిక ఎం.పీ.డీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మండలం గంగారాం గ్రామంలో "స్వామిత్వ" పై ఎం.పీ.పీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. స్వామిత్వా (SVAMITVA) సర్వేలో భాగంగా గ్రామ కంఠం పరిధిలో ఇల్లు మరియు ఇళ్ల స్థలాలకు సర్వే చేసి జారీ చేసిన 9(2) నోటీసులపై పిర్యాదులను స్వీకరించారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి సొంత ఇంటి స్థలాలు, నీటి వనరులు ఇతర సొంత ఆస్తులపై సర్వే నిర్వహించి వారికి భూహక్కు కార్డులను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గతం ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఈ బృహత్తరమైన కార్యక్రమం చేపడుతుందని, దీనివలన గ్రామంలో ఎటువంటి భూతగాదాలు తలెత్తకుండా వారి వారి ఆస్తులను గుర్తించి కేటాయించడం జరుగుతుందన్నారు. సమ్మతం తెలిపిన ఆస్తి యజమానుల నుండి సంతకాలు తీసుకున్నారు. ఆస్తి యజమానులకు సామిత్వా సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సర్వేను ఖచ్చితత్వంతో చేయమని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి లోని మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ సిబ్బంది, గంగారాం సర్పంచ్ పేడాడ జోష్ణ, దేశం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయములో ఇందిరాగాంధీ జయంతి



**మెలియాపుట్టి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గ్రంథాలయ అధికారిని అనురాధ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి మరియు మహిళా దినోత్సవం బుధవారం నిర్వహించారు .ఈ సందర్భంగా భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం మహాలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు .తదనంతరం చిత్రలేఖన , రంగవల్లికలు పోటీలు నిర్వహించారు .ఈ పోటీల్లో జాడ్పిహెచ్ హై స్కూల్, కేజీబీవీ, నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.రేపు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని ,విద్యార్థులకు ఉదయం 10 గంటలకు గ్రంథాలయంలో బహుమతి ప్రధానం చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమములో, ఉపాధ్యాయులు నీలిమ, నమిత, డనీలిమ ,జయంతి ,ప్రియాంక, గణేష్, హేమలత ,తదితరులు,పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ సేవలుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీడీవో



**కోటబొమ్మాలి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఇటీవలే కోటబొమ్మాలిలో ప్రారంభించిన అన్నా క్యాంటీన్ ప్రభుత్వం నిర్వహించడంతో దాని సేవలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయని స్థానిక ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ అన్నారు . ఆయన బుధవారం అన్న క్యాంటీన్ ను మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భోజనాల నిర్వహణ, సిబ్బంది సేవలు, వంటకాలును పరిశీలించారు. సందర్భంగా అన్న క్యాంటీన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు. అన్నా క్యాంటీన్ పరిసరాల్లో మరిన్ని వసతులు కల్పించేదుకు చర్యలు చేపడతామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి పేదవాడు ఆనందంగా భోజనం చేసేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తామని అన్నారు.

# వైయస్ జగన్ కలిసిన బొడ్డేడ ప్రసాద్, కరణం ధర్మశ్రీ



**అచ్యుతాపురం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు, కరణం ధర్మశ్రీ మర్యాదక పూర్వకంగా కలిశారు, నియోజకవర్గ, పార్లమెంట్ పరిధిలో ఉన్న సమస్యలపై చర్చించారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజాదరణ ఉన్నదని, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోనికి విధిగా తీసుకువెళ్తున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు తెలియజేశారు

# అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకంలో రెండో విడత



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** గుండాల జంక్షన్ లో ఉన్నటువంటి శంకరం ఆర్వో హాల్ నందు వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ నగదు పంపిణీ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రైతు సోదర సోదరీమణులకు చేతులెత్తి నమస్కారం తెలుపుతూ.. రైతే రాజు కావాలని అని కొనియాడారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేయబడుతూ, రైతులకు ఒక ఆధారం చూపించాలని ఉద్దేశంతో ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం చేశారో రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సరే ప్రతిష్టాకరంగా ఈ కార్యక్రమంలో చేపడుతున్నారు అన్నారు. సూపర్ 6 లో భాగంగా అన్ని కార్యక్రమంలో నెరవేస్తున్న సందర్భంలో ఈ కార్యక్రమం కూడా నెరవేరుస్తున్నారు అంటూ రైతులకు అండగా ఈ ప్రభుత్వం నిలబడుతుంది అన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు కలిపి సంవత్సరానికి 20000 చొప్పున ఆర్థిక సహాయం రైతులు అందజేస్తున్నారన్నారు. అందజేస్తున్నారన్నారు. సూపర్ 6 లో భాగంగా 21 విడతగా పిఎం కిసాన్ నిధులు 2000/- చొప్పున అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 5000/- రూపాయలు కలిపి రెండవ విడతగా మొత్తం 7000/- రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులు ఖాతాల్లో రూ. 3,135. 01 కోట్ల జమ చేయుచున్నారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కింద అనకాపల్లి జిల్లా లో 2,42,480 మంది లబ్ధిదారులు ఉండగా 242.48 కోట్ల రూపాయలు మరియు అనకాపల్లి నియోజకవర్గంలో 22,300మంది లబ్ధిదారులుగాను 14.56 కోట్ల రూపాయలు, 2025-26 సంవత్సరం గాను అనకాపల్లి జిల్లా 2,42,480 లబ్ధిదారులకు గాను 319.82 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది అన్నారు . అనంతరం అనకాపల్లి నియోజకవర్గ 14.56 కోట్ల రూపాయల చెక్కును విడుదల చేశారు.ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీయూఎఫ్ఐ డిసిచైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్రగవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు గారు, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇతర సంస్థల చైర్మన్లు, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, మరియు వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సంజీవపురం స్మశానవాటికలో మంచినీటి బోరుకు భూమి పూజ



**దేవరాపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి పంచాయితీ శివారు సంజీవపురం స్మశానవాటికలో బుధవారం మంచినీటి బోరుకు స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ భూమి పూజ చేశారు. మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నుంచి సుమారు లక్ష రూపాయల నిధులను ఎంపీపీ బుల్లిలక్ష్మి కేటాయించారు. ఈ నిధులతో బోరు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా స్మశాన వాటికలో వేధిస్తున్న మంచినీటి సమస్యకు పరిష్కార మార్గం చూపిన ఎంపీపీ బుల్లిలక్ష్మీ, జెడ్పీటీసీ సత్యం, సర్పంచ్ చింతల వెంకటరమణకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ రెడ్డి నారాయణమూర్తి, కరక దొంగబాబు, రెడ్డి ఆసిబాబు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**: సిఐటియు**



**నర్సీపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో నర్సీపట్నంలో నిరసన తెలియజేశారు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు ఎం ప్రసన్న మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలు బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు అప్పులు చేసి వంటలు చేసే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం గుర్తించి తక్షణమే బిల్లులు విడుదల చేయాలని అన్నారు కార్మికుల కనీస వేతనాలు 10000 ఇవ్వాలని భీమా సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకంలో పనులకు ప్రతిపాదనలు ఇవ్వండి

**: ఏపీవో చిన్నారావు**

**రావికమతం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకంలో చేపట్టబోయే పనులకు ప్రతిపాదనలు ఇవ్వాలనే ఉపాధి హామీ పథకం ఏపీవో చిన్నారావు కోరారు. చిన పాచిల పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పంట కాలవలు, ఫారం పాండ్, కందకాలు చెరువులు తదితర మట్టి పనులు చేపడుతున్న విషయం తెలిసిందేనన్నారు. గ్రామ పరిధిలో ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలోఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. 280 పనులు సంబంధించిన ప్రతిపాదనలు గ్రామస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ చేసిన హోంగార్డు కైసర్ల కృష్ణారావుకు ఆర్థిక సహాయం అందజేసిన

**: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాలి**

**నర్సీపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ పొందిన కైసర్ల కృష్ణారావుకు జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు అలవెన్స్‌ను విరాళంగా అందించగా, ఆ నిధులతో కూడిన రూ. 4,03,670/- విలువైన చెక్కును ఎస్పీ గారు తన కార్యాలయంలో కైసర్ల కృష్ణారావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "కృష్ణారావు గారి సేవలు అత్యంత నిబద్ధతతో, నిజాయితీతో సాగాయి. ఆయన విధేయత మరియు విశ్వసనీయత శ్లాఘనీయమైనవి" అని పేర్కొన్నారు. అలాగే, సహోద్యోగుల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించిన హోంగార్డుల సామాజిక పట్లతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సి.హెచ్. తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

**- ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ**



**అనకాపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటనారాయణ, ఎస్.ఐ శేషగిరితో కలిసి అనకాపల్లి టౌన్ పరిధిలోని ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, నో-పార్కింగ్ నియమాలు, ప్రజల భద్రతపై సవివరంగా అవగాహన కల్పించి అధికారులు ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. తమకు కేటాయించిన ఆటో స్టాండ్ల నుంచే ఆటోలు నడపాలని, ఫోర్-రోడ్స్ జంక్షన్ వద్దకు రావద్దని సూచించారు. ఫోర్ రోడ్స్ దగ్గర ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఆటోల్లో అనుమతించిన పరిమితికి మించి విద్యార్థులు లేదా ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా లౌడ్‌స్పీకర్లు (డెక్కలు) వినియోగించవద్దని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ, ముఖ్యంగా నో-పార్కింగ్ ప్రాంతాలలో ఆటోలను నిలపవద్దని స్పష్టం చేశారు. ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గి, ప్రజల రాకపోకలు సౌకర్యవంతంగా సాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తారు రోడ్డు పనులు ప్రారంభం

**రావికమతం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో చినపాచిల నుంచి టి. అర్జాపురం వరకు ఉన్న రోడ్డు తారు రోడ్డుగా అభివృద్ధి పనులు కానీ బుధవారం ప్రారంభమయ్యాయి. మండలంలో టి. అర్జాపురం, కోట్నాబిల్లి, కేబిపీ అగ్రహారం పంచాయతీల పరిధిలో పలు గ్రామాలను కలుపుతున్న ఈ రహదారి గుంతలతో శిథిలావస్థకు చేరుకుంది . ఈ విషయమై గిరిజన నుంచి తీవ్ర నిరసనలు ఎదురు కావడంతో ఈ రోడ్డు అభివృద్ధికి నాబార్డ్ నుంచి ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో 13.7 కిలోమీటర్ల రోడ్డు ను తారు రోడ్డు పనులు తొందరగ పూర్తి చేస్తామని ప్రాజెక్ట్స్ ఏ ఈ శ్రీనివాసరావు చెప్పారు.



# లైంగిక వేధింపుల చట్టాలపై మహిళలు అవగాహన చెందాలి

**– లైంగిక వేధింపుల నిరోధం అందరి బాధ్యత**

**– ఎపి మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ**

**శ్రీకాకుళం, నవంబరు 19, మేజర్‌న్యూస్:** లైంగిక వేధింపుల చట్టాల పై మహిళలు అవగాహన చెందాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కళావేదికలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లైంగిక వేధింపులను సమర్ధవంతంగా ఎదుర్కొనుటకు ఆచరించే విధానం పై వర్క్ షాప్ నకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎక్కువగా గృహ హింసకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయన్నారు. లైంగిక వేధింపులపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వయం రక్షణకు విద్యార్థులు కరాటే వంటి వాటిని నేర్చుకోవాలని చెప్పారు. మహిళలు పని చేయడానికి వెళ్లిన సమయంలో అక్కడ వేధింపులకు గురౌతున్నట్లు తెలిపారు. మహిళలు తమకు ఉండే మహిళా హక్కులు కాపాడుకోవాలన్నారు. సంఘటిత రంగాల్లోనే లైంగిక వేధింపులకు గురౌతున్నట్లు వివరించారు. మహిళలు తమకు జరుగుతున్న లైంగిక వేధింపులను ఫిర్యాదు చేయడానికి ముందుకు వచ్చి చట్టాల పై అవగాహన పెంచుకోవాలన్నారు. బయటికి పనికి వెళుతున్నపుడు సంతోషంగా వెళ్లాలని, కొంత వారికి జరుగుతున్న వేధింపులు బయటకు చెప్పుకోలేక, పని మానూకోలేక పనులకు బాధతో వెల్తున్నారన్నారు. వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, జీడి పరిశ్రమ, తదితర పరిశ్రమల్లో పనిచేయడానికి మహిళలు వెలతారని అక్కడ వేధింపులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాల్లో లోకల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. లైంగిక వేధింపుల చట్టం 2013లో తీసుకురావడమైనదని, ఈ చట్టం అమలుకు కృషి జరుగుతోందన్నారు. ఉద్యోగులకు కూడా ఈ చట్టం పై సరియైన అవగాహన లేదన్నారు. జిల్లాల్లో లైంగిక వేధింపుల చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అసంఘటిత కార్మికులకు కూడా ఈ చట్టం పై అవగాహన ప్రతీ ఒక్కరిలో ఉండాలన్నారు. కమిటీల్లో ఉన్న వారు ఈ చట్టం పై శిక్షణ తీసుకోవాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ భాత్యత తీసుకొని లైంగిక వేధింపులను అరికట్టడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కువ మంది మహిళా కార్మికులు ఉన్నట్లు వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు స్థానిక ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు కావాలని చెప్పారు. స్థానిక కమిటీలు లేక విద్యార్థులు కమిషన్ వద్దకు రావలసి వస్తోందని చెప్పారు. చట్టాల పై మహిళలకు అవగాహన ఉన్ననాడే లైంగిక వేధింపులు తగ్గుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహిళలకు సురక్షితమైన ప్రాంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఎక్కువ మంది మహిళలు పని చేసే చోట స్థానిక ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు అయ్యే విధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్




ప్రొఫెసర్ కె.ఆర్. రజిని మాట్లాడుతూ మహిళా సాధికారత ప్రారంభమైనట్లు చెప్పారు. లైంగిక వేధింపులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో లైంగిక వేధింపుల చట్టం చేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు కోసం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కొంత మంది మహిళలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. మహిళలు అభివృద్ధి పథంలో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులు ఉంటారని చెప్పారు. కార్మికులు పనిచేసే చోట పది మంది మహిళలు కంటే ఎక్కువ ఉంటే స్థానిక కంప్లైంట్ కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారీమణి మాట్లాడుతూ మహిళల సమస్యలు ఛైర్ పర్సన్ కు తెలపాలన్నారు. అన్ని శాఖల మహిళలు లైంగిక వేధింపులకు గురౌతున్న ట్లు చెప్పారు. బయటకు చెప్పుకోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమునిపట్నం ప్రిన్సిపాల్ పెంకి సురేఖ మాట్లాడుతూ పనిచేసే చోట లైంగిక వేధింపులను మహిళలు ఎదుర్కొంటున్నారన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళలకు న్యాయం జరగాలని కోరారు. లోకల్ కంప్లయింట్ కమిటీ నుండి లక్ష్మీ కుమారి మాట్లాడుతూ తప్పు చేస్తే శిక్ష వస్తుందనే విధంగా ఈ కమిటీ స్వచ్ఛందంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. పనిచేసే చోట మహిళలకు వేధింపుల నిరోధానికి స్థానిక కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు కావాలని కోరారు. బెజ్జిపురం మనోవికాస కేంద్రం అధ్యక్షులు ప్రసాదరావు మాట్లాడుతూ మహిళల హక్కులకు భంగం వాటిల్లకూడదన్నారు. మహిళలు మహిళా సాధికారతను సాధించాలన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశానంతరం సురక్షిత గ్రామ కార్యక్రమం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సలహా దారులు రావూరి సూయిజ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఐ. విమల, డా. బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సోషల్ వర్కర్ యు. కావ్యజ్యోత్న, ఎన్.ఎస్.ఎస్. జిల్లా కో ఆర్డినేటర్ వనజ, స్వచ్ఛంద సేవా సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భిక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం,** మేజర్ న్యూస్: నవంబర్ 19: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఈరోజు పాతపట్నం పట్టణంలో జరిగిన అయ్యప్ప స్వామి అన్నసంతర్పణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాతపట్నం, అచ్యుతాపురం ముత్యాలమ్మ వీధి నందు అయ్యప్ప దీక్షాపరులు మజ్జి జోగారావు గురుస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప భక్తులకు, దీక్షాపరులకు తమ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, సేవా కార్యక్రమాలు సమాజంలో మానసిక ప్రశాంతతను, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇన్చార్జ్ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి నరసన్నపేట వచ్చిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుకు తెలుగుదేశం నాయకులు కలిశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలంతా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, నరసన్నపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి వితంతు పెన్షన్ సమస్యను ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు తీసుకెళ్లారు. స్పౌజ్ కోటా కింద మంజూరు చేస్తున్న భరోసా పెన్షన్ మంజూరు లో ఉన్న సమస్యను తెలియజేశారు. వృద్ధాప్యంతో చనిపోయిన భర్త పెన్షన్ భార్యకు ఇస్తున్నారని, మధ్య వయసులో అకాల మరణం పొందిన వితంతువులకు పెన్షన్ భరోసా లభించడం లేదని తెలియజేశారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చినట్లు కృష్ణ బాబు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జామి వెంకట్రావు, గొద్దు చిట్టిబాబు, బోయిన సతీష్, ఉన్న పెద్దబాబు, సరిపల్లి మధు ఉన్నారు.



# అన్నదాత సుఖీభవ



**పాతపట్నం, నవంబరు 19, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోన్-1 కోఆర్డినేటర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాస రెడ్డి , శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫరహ్మద్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో తన నూతన స్వగృహం వద్ద రైతు సంబర సభ అన్నదాత సుఖీభవ పీ.ఎం కిసాన్ మహోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జోన్ 1 జోనల్ కోఆర్డినేటర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసరెడ్డి పాల్గున్నారు. ఈ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతోందని,రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తుందని గుర్తుచేశారు. ఈ సభలో రైతు సోదరులు చంద్రన్నా.. సుఖీభవ' అంటూ హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద రెండవ విడతగా రూ. 7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి రైతు సోదరుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. 'వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారు. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పరహాన్ అహ్మద్ ఖాన్ , ఐదు మండలాల అధికారులు,పి ఏ సి యస్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ ఛైర్మన్లు,ఐదు మండలాల అధ్యక్షులు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పకాలిక కోర్సులకు ఉచిత శిక్షణ

**అరకులోయ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఆర్ ఐ టి ఐ)లో స్వల్ప కాలిక కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపాల్ వై. ఉమాశంకర్ తెలిపారు. స్వల్పకాలిక కోర్సులలో శిక్షణ పొందేందుకు ఆసక్తి కనబరిచే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులతో పాటు ఆపై విద్యనభ్యసించిన అభ్యర్థులు స్వల్పకాలిక కోర్సులలో శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. అర్హులైన అభ్యర్థులకు మూడు నెలల కాలవ్యవధిలో స్వల్పకాలిక కోర్సులలో శిక్షణ ఇస్తామని ఆయన వివరించారు. వచ్చేనెల 1వ తేదీలోగా అభ్యర్థులు ఆర్ ఐ టి ఐ కార్యాలయానికి నేరుగా దరఖాస్తులు పెట్టుకోవచ్చని ఆయన చెప్పారు. స్వల్పకాలిక కోర్సులకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ వై. ఉమాశంకర్ తెలిపారు.

## గురువారం ఎమ్మెల్యే డైరీ



**పలాస, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** గురువారం పలాస శాసనసభ్యులు గౌతు శిరీష కార్యక్రమాల వివరాలు. ఉదయం 10.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలు పలాస సాయి ప్రశాంతి మందిరంలో పాల్గొంటారు. ఉదయం 11.00 గంటలకు శ్రీకాకుళం లో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటల నుండి పలాస పార్టీ కార్యాలయం లో అందుబాటులో ఉంటారు.

# స్టీల్ ప్లాంట్ కార్మికులపై చంద్రబాబు వ్యాఖ్యలు దుర్మార్గం




**– సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం**

**విశాఖ సిటీ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్ మనుగడకు ముఖ్యమైన సొంత గనులు సాధించకుండా చంద్రబాబు నాయుడు కార్మికులపై అనుచిత వ్యఖ్యలు చేసి కార్మికుల మనోభావాలను దెబ్బతీసారని, ఇది పచ్చి దుర్మర్గామైనదని, దీన్ని సిపిఎం పార్టీ, సిఐటియు ఖండిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఖండిస్తూ కార్మికులపై దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం జగదాంబ సిఐటియు కార్యాలయంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడులతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ గత 15ఏళ్ళ నుండి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్కు సొంతగనులు కావాలని, అదేవిధంగా స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకూడదని ఐదేళ్ళ నుండి పోరాటాలు చేస్తున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాల్సింది పోయి స్టీల్ ప్లాంట్ ను పూర్తిగా నాశనం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.కార్మికులే వారి జీవితాలను త్యాగాలు చేసి పోరాడుతున్నరన్నారు. చంద్రబాబు నాయుడు 2010లో ఢిల్లీ జంతర్ మంతర్ లో కార్మికులందరు ధర్నా చేస్తున్న సందర్భంలో కార్మికులు త్యాగాలు చేస్తున్నారు,సొంత గనులు కోసం పోరాడుతున్నారు, వారి సొంత ప్రయోజనాల కోసం పోరాడుతున్న వారిని చూసాను గానీ ఆంధ్రరాష్ట్రం కోసం పోరాడుతున్నవారు మీరేనని చెప్పి అధికారంలోకి వచ్చాక భిన్నమైన స్వరాలను విన్పిస్తున్నారన్నారు. అందులో రెండు అంశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఒకటి అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రయోజనాలకి, రెండవది అదానీ ప్రయోజనాలకి చంద్రబాబు నాయుడు కట్టుబడి వున్నారని స్పష్టంగా అర్థమౌతుందన్నారు. ఎందుకంటే ఆర్సెలార్ మిట్టల్, అదానీ మనుషులు కలిసి ఇటువంటి వ్యూహరచనలు చేసారని విమర్శించారు. మోడీ వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు అక్కడ భూ సేకరణ జరగకుండానే అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఇక్కడ వస్తుందని సొంతగనుల కోసం మాట్లాడిన పెద్దమనిషి విశాఖ స్టీల్ప్లాంట్ కోసం సొంతగనుల కావాలని ఎందుకు మాట్లడటం లేదనీ ప్రశ్నించారు. సెయిల్లో మెర్జిచేస్తే భారీ లాభం తీసుకురావచ్చు. ఎందుకంటే 100 సంవత్సరాలకు సరివడ గనులున్నాయని దీనిలో స్టీల్ ప్లాంట్ కలిపితే మరింత విస్తృతం చేయవచ్చని ఉక్కు చైర్మన్ చెప్పడం జరిగిందన్నారు. ఉక్కు శాఖ మినిట్స్లో చూసినట్లైతే విశాఖ స్టీల్ ప్లాంట్ చాలా విలువైనది,దేశ ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు, ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరమైనదని సొంతగనులు లేకపోవడం వల్లే తీవ్ర నష్టాలకు తావిస్తుందని పేర్కొన్నారని తెలిపారు.ఇన్ని విషయాలు తెలిసినప్పటికి ముఖ్యమంత్రి అదానీతో ఒప్పందం కుదుర్చుకున్నారని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ప్లాంట్ ఏర్పాటుకు చేసుకున్న ఒప్పందంలో స్టీల్ప్లాంట్ ఏర్పడిన తరువాత 50శాతం పెట్టుబడిలో రాయితీ ఇస్తుంది. 15 సంవత్సరాలు పాటు ఉచితంగా నీరు, విద్యుత్ అందిస్తాని చంద్రబాబు తెలిపారని లోక్నాథం పేర్కొన్నారు.ఒక ప్రైవేటీ కంపెనీకి కోట్ల రూపాయిలు లాభాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబునాయుడు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఎందుకు చేయరని మేము అడగదలుచుకున్నామన్నారు. అలాగే మన రాష్ట్ర ఎంపీలు మైనింగ్ మినిష్టర్ దగ్గరికి వెళ్లి స్టీల్ ప్లాంట్ కోసం అర్సెలార్ మిట్టల్కు సొంతగనులు కేటాయించాలని కోరుతున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు. గతంలో కేంద్రమంత్రి రాంమోహన్ నాయుడు ఎంపిగా ఉన్న సమయంలో స్పష్టంగా స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అవసరమైతే మేము రాజీనామ చేస్తామని అదే కాకుండా 21 మంది ఎంపీలున్నారని వారు ఖచ్చితంగా ఒత్తిడి తీసుకొస్తే స్టీలును పరిరక్షించుకోవడానికి అవకాశముంటుందని తెలిపారు, ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న ఆయన అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడుతున్నారని, విశాఖ స్టీల్ప్లాంట్ కోసం మాత్రం మాట్లాడడం లేదన్నారు. ఆయన ఇంకోమాట కూడా అమ్మేదెవరు ? కొనేదెవరు ? నేను జోక్యం చేసుకుంటాను ప్రైవేటీకరణ జరగనివ్వనని చెప్పి ఇప్పుడు మాటలు మారుస్తున్నారన్నారు.గత 18 నెలల నుంచి నాశిరకమైన రా మెటీరియల్ వలన ఉత్పత్తి కూడా సక్రమంగా జరపడంలేదన్నారు. గతంలో ఒక పర్నేస్ ద్వారానే ఉత్పత్తి జరిగేది ఇప్పుడు మూడు పర్నేస్లు ద్వారా ఉత్పత్తి జరుగుతుంది. గతంలో 40 నుంచి 45 శాతం ఉత్పత్తి ఉంటే నేడు 80శాతం ఉత్పత్తి అవుతపుతుందని ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. మరి కార్మికులు సోమరితనంగా ఉన్నారని ఎలా అంటారనీ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఉత్పత్తి అధికంగా ఉండి నాశిరకమైన రా మెటీరియల్ ఇస్తువుంటే వారు నాణ్యమైన ఉత్పత్తిని ఎలా చేస్తారు? ఉత్పత్తికి జీతాలక లింకు చేసేందుకు చూస్తున్నారని, ఒకవైపు నాణ్యమైన రా మెటీరిల్ సప్లయ్ చేయకపోవడం వలన నష్టాలు వస్తున్నాయని నివేదికలో చెబుతూ వుంటే వాటిని సరిచేయకుండా కార్మికులపై నెట్టేస్తే ఎలా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు 8నెలలకు ఒకసారి సమీక్ష చేస్తానని అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న స్టీల్ప్లాంట్ పై ఎందుకు రివ్యూ చేయలేదని ప్రశ్నించారు. 5500 మంది కాంట్రాక్టు కార్మికులను 1600 పర్మినెంట్ కార్మికులను తొలగిస్తే అధిక ఉత్పత్తి ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చూడాల్సింది పోయి వక్రబుద్ధితో చూస్తుంటే అదానీ, మిట్టల్ ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి గ పనిచేస్తున్నారని అర్థమైందన్నారు.సమ్మిట్లో దాదాపు 50లక్షల కోట్ల రూపాయిలు పెట్టుబడి లక్ష్యంగా పనిచేస్తున్నామని 13లక్షలు పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. దీనిపై ఏమైన శ్వేతపత్రం విడుదల చేయగలరా? అని లోకనాథం ప్రశ్నించారు. నవంబర్లో మళ్ళీ ఇంకోక సమ్మిట్ కు సిద్ధమౌతున్నారని, పెట్టుబడులు వస్తే మేము స్వాగతిస్తాం. కానీ ఉన్న స్టీల్ ప్లాంట్ని నిర్వీర్యం చేసి ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం సరైనదికాదన్నారు. స్టీల్ప్లాంట్ కార్మికులు రెండేరెండు అడుగుతున్నారు ఒకటి సొంతగనులు కేటాయించడం, రెండు సెయిల్లో విలీనంఎచేయడం. కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న సరే ఈ రెండు అంశాలపై కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి పెంచడంలేదని ప్రశ్నించారు ఎన్నికల సమయంలో మీరు మాట్లాడిన మాట్లకు నేడు మాట్లాడిన మాట్లకు చాలా వ్యత్యసముందన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పుడు గవర్నమెంట్ స్టీల్ ప్లాంట్, స్టీల్ ప్లాంట్ భూములను అమ్మేస్తున్నారని చెప్పిన మీరు నేడు మీరు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు.

# నగరంలో స్మార్ట్ వెండింగ్ జోన్ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టండి

**– జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** అర్హులుగా గుర్తించిన వీధివిక్రయదారుల కొరకు ఏర్పాటు చేయనున్న స్మార్ట్ వెండింగ్ జోన్లను అన్ని సదుపాయాలతో సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి ,ఎం.మల్లయ్య నాయుడులతో కలిసి జోన్ 2 లో ఎండాడ ట్రిబుల్ ఆర్ సెంటర్ సమీపంలో, జోన్ 4 లో సెంట్రల్ పార్క్ కు రోడ్డు ముఖంగా తూర్పు, పడమర, దక్షిణ భాగంలో ఉన్న ప్రతిపాదించిన స్మార్ట్ వెండింగ్ జోన్ల స్థలాలను స్వయంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 21 స్మార్ట్ వెండింగ్ జోన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడమైనదని అందులో భాగంగా మొదటి ఫేజ్ లో ముందుగా జోన్ 2,4,6 లో మూడు వెండింగ్ జోన్లను బెనిఫిషియరీ కంట్రిబ్యూషన్ తో ,పి పి పి మోడ్యుల్ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి విక్రయిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు , వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు , ఆధునిక పద్ధతిలో ప్రజల సౌకర్యార్థం ఈ వెండింగ్ జోన్లను నగరంలో ఏర్పాటు చేయడం జరుగుతున్నది అన్నారు. ఆయా స్థలాలను పరిశీలిస్తూ ఏర్పాటు చేయనున్న స్మార్ట్ వెండింగ్ జోన్లలో అవసరమైన సదుపాయాలతో (ఫ్యాన్‌లు, లైట్లు మొదలైనవి కూడిన పోర్టబుల్ కంటెయినర్లు గా ఏర్పాటు, దుకాణాలకు అవసరమైన పరికరాలు, ఉపకరణాలను నడపడానికి తగిన విధంగా ప్రాంతం మొత్తం విద్యుదీకరణ చేయడం. పరిసరాలు ఆకర్షణీయంగా కనిపించేలా ఆహ్లాదకరమైన , సుందరీకరమైన లైటింగ్ ఏర్పాటు, మొత్తం వెండింగ్ జోన్ సోలార్ శక్తితో నడిచే విధంగా రూపకల్పన చేయడం – తద్వారా కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గింపు, వెండింగ్ జోన్ల భద్రత కోసం సీసీ టీవీ పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు,ప్రతి వెండింగ్ జోన్‌కు ప్రత్యేకంగా సెంట్రల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా శుభ్రత, రోజువారీ శానిటేషన్, భద్రత మరియు వైఫై, ప్లే జోన్‌లు వంటి సౌకర్యాల నిర్వహణ, ప్రతి ప్రాంతంలో మరుగుదొడ్లు (టాయిలెట్లు)



ఏర్పాటు, ప్రతి దుకాణానికి ప్లంబింగ్ మరియు తాగునీటి సరఫరా, వినియోగదారుల కోసం వాష్‌బేలు మరియు చేతులు కడుక్కోవడానికి వాష్ బేసిన్లు,వినియోగదారులు సేదతీరడానికి ప్రత్యేకంగా సీటింగ్ జోన్‌లు మరియు నిర్ణీత ప్రదేశాలు తదితర సదుపాయాలతో, గాలి, వెలుతురు కలిగిన విధంగా స్మార్ట్ వెండింగ్ జోన్లు ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేస్తూ ప్రణాళికలను రూపొందించడం జరుగుతున్నదని,ఇది వీధి విక్రయిదారులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని కమిషనర్ తెలిపారు.ఆయా వెండింగ్ జోన్ల స్థలాలకు సంబంధించి ప్రతిపాదించిన నమూనాలను ఆర్కిటెక్ట్ వంశీకృష్ణ కమిషనర్ కు వివరించగా, కమిషనర్ పరిశీలించి అన్ని మౌలిక సదుపాయాల రూపకల్పనతో పూర్తి నివేదికను సిద్ధం చేసి కార్యాచరణ చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో , పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజ్ ,డిసిపి హరిదాస్ ,ఏసీపీలు శాస్త్రి, ఝాన్సీ లక్ష్మి, ఉప కార్య నిర్వహణ అధికారి వెంకటేశ్వరరావు,ఏపీడీలు శ్రీరామ్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో దారుణ హత్య..!

**విశాఖ క్రైం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మద్యం మత్తులో ఇద్దరు మధ్య స్వల్ప తగాదా హత్యకు దారితీసింది. కర్రతో దాడి చేయడంతో చిరంజీవి 38 మృతి చెందాడు. ఈ ఘటన నగరంలోని డైమండ్ పార్క్ ప్రాంతంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది.ఫోర్త్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన చిరంజీవి.. భార్యతో మనస్పర్థలు కారణంగా ఒంటరిగా జీవిస్తున్నాడు. ఎచ్చెర్ల ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ రెడ్డి, చిరంజీవి స్నేహితులు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం డైమండ్ పార్క్ సమీపంలో డబ్బుల విషయంలో ఇద్దరు గొడవ పడ్డారు. ఈ క్రమంలో లక్ష్మణ్.. చిరంజీవిపై కర్రతో దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



# సర్పంచ్ గా పోటీ చేస్తున్నా సహకరించండి

**నరసన్నపేట, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను సహకరించండి అంటూ నేతింటి విశ్వేశ్వరరావు ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆదివారం పేట వీధిలో ప్రచారం నిర్వహించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కరించేందుకు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, అధికార తెలుగుదేశం పార్టీ సహకారంతో పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగుతున్నారు. అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది ఎమ్మెల్యే ఎంజీఆర్.

